సమావేశము – III
వాల్యూము – III
నెం.5

వెల : రూ. 9-00
5 అక్టోబర్, 2015
సోమవారం,
(శక సం. 1937,
అశ్విన్ – 13)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ప్రశ్నోత్తరాలు | ... | 2 |
| 2. | సభా కార్యక్రమం : కాంగ్రెస్ పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 12 |
| 3. | ప్రశ్నోత్తరాలు | ... | 13 |
| 4. | లఘు చర్చ : విద్యుత్ సరఫరా గురించి | ... | 17 |

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

# తెలంగాణ శాసన పరిషత్

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి చైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

*****

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - ఐదవ రోజు)

## సోమవారము, అక్టోబర్ 5, 2015

ఉదయం 10.00 లకు సభ ప్రారంభమయినది.

(చైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

***

MR.CHAIRMAN: Good morning to everybody. Now Question hour.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా. రైతు సమస్యలు, వారి ఆత్మహత్యల గురించి రెండు రోజులపాటు చర్చ కొనసాగింది. అందుకు గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు వివరణ ఇవ్వడం జరిగింది. మేము కోరేది ఒకటే. రుణ మాఫీ ఒకేసారి జరగాలి. ఆ రకంగా ఈ సభాముఖంగా ప్రకటన చేసినట్లైతే రైతులకి ఒక మంచి సంకేతం వెళుతుంది. కానీ చేయలేదు. ప్రభుత్వానికి ఇంత మొండిపట్టుదల మంచిది కాదు. ఎన్నో వేల కోట్ల రూపాయలతో, అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. Indian Credit Rating Agency వారు జాతీయ తలసరి ఆదాయం గురించి రాస్తూ, తెలంగాణలో అతి తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు.

మిస్టర్ చైర్మన్: దయచేసి క్వశ్చన్ అవర్ పూర్తికానివ్వండి. దయచేసి సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : నేను మాట్లాడుతున్నది కూడా చాలా ముఖ్యమైన అంశమే అధ్యక్షా. రైతులకు భరోసా ఇవ్వడంలో ......

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : Please. After Question Hour.

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్: దయచేసి క్వశ్చన్ అవర్‌కు సహకరించాలి. దాని తరువాత తప్పకుండా మాట్లాడదాం. ఆ అంశంపైన ఇప్పటికే రెండు రోజులు చర్చించాం. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు రెండున్నర గంటలపాటు సమాధానం ఇచ్చారు. దయచేసి సభ్యులు సహకరించాలి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మనం జరిపిన చర్చలకు ఒక పరిష్కారం ఉండాలి. బయట రైతాంగం ఎంతో ఆశతో ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది రైతు సబ్జెక్టు. ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో.....

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్: నేను కాదంటున్నానా? క్వశ్చన్ అవర్ తరువాత తప్పకుండా మాట్లాడుకుందాం. దయచేసి సభ్యులు సహకరించాలి.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర రావు, ఫారూక్ హుస్సేన్, శ్రీమతి ఆకుల లలిత "Help Drought Farmers, SHAME.. SHAME.. **రైతులకు ఏక మొత్తంగా ఋణ మాఫీ ప్రకటించాలి** " అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ, వెల్‌పైకి రావడం జరిగింది. శ్రీ ఎన్. రామచంద్రా రావు తమ స్థానంలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వము రైతుల ఆత్మహత్యలను నిలుపుదల చేయడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు రైతన్నకు భరోసా కల్పించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ దిశగా రైతులను ఆదుకోవడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారు, వివిధ రాజకీయ పార్టీల వారు మాట్లాడుతున్నట్లుగా రైతులకు రూ.17,000కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది. మిగిలిన రూ.8,500కోట్ల రూపాయల రుణాన్ని one-time settlement చేయడానికి చర్యలు తీసుకుంటూ,

కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. FRBM సీలింగ్‌ను 3 నుండి 3.5కి పెంచినట్లైతే, one-time settlement చేయడానికి అవకాశముంది. రాష్ట్రప్రభుత్వం ఆర్థిక వనరులను, వెసులుబాటును చూసుకుని....

(అంతరాయం)

మిస్టర్ చైర్మన్: నిరసన తెలపడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది. మంత్రిగారిని మాట్లాడనివ్వండి. ప్లకార్డులను తీసివేయండి. ప్లీజ్.

శ్రీ కడియం శ్రీహరి: వనరులను కూడగట్టుకుని, రైతులను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. One-time settlement చేస్తామని, దానిని పరిశీలిస్తున్నామని, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాంగ్రెస్ మరియు బిజెపి నాయకులు దేశంలో ఎక్కడా లేని విధంగా, మరెక్కడా జరగని విధంగా ఇక్కడే ఏదో జరిగిపోతుందన్నట్లుగా రాద్ధాంతం చేస్తున్నారు.

(సభలో తీవ్ర అంతరాయం)

మిస్టర్ చైర్మన్: చెబితే వినండి. మంత్రిగారు చెప్పేది విన్న తరువాత నిరసన తెలుపండి. నేను వద్దనలేదు కదా. ప్లీజ్.

శ్రీ కడియం శ్రీహరి: ప్రతిపక్షాలు శవ రాజకీయాలు మానుకోవాలి. ప్రభుత్వానికి మంచి సూచనలిస్తే, అమలుచేయడానికి సిద్ధంగా ఉన్నాము. అరవై సంవత్సరాలు శనిలా ఈ దేశాన్ని పరిపాలించిన వాళ్లు మీరు. ఏ రకంగా మీరు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారో, పేదల బతుకులతో ఏ రకంగా ఆడుకున్నారో ప్రజలకు తెలుసు. ఈ పదహారు నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. మంచి సూచనలివ్వండి. రాజకీయాలకు అతీతంగా అందరం పనిచేద్దాం.

(సభ సజావుగా జరగడానికి సహకరించమని గౌరవ చైర్మన్ పదేపదే కోరినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు శాంతించకుండా, నినాదాలు చేయసాగారు)

మిస్టర్ చైర్మన్: సభ్యులంతా సభా సాంప్రదాయాన్ని పాటించాలి. ఎవరి స్థానాల్లో వారు కూర్చోవలసిందిగా కోరుతున్నాను. క్వశ్చన్ అవర్ తరువాత మీ నిరసన తెలపండి.

(సభ్యుల నినాదాలు కొనసాగుతూనే ఉన్నాయి)

మిస్టర్ చైర్మన్: సభను పది నిముషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం గం.10.10 ని.లకు వాయిదా పడింది)

10.20 ఉ. (After break, the House reassembled at 10.21a.m. with the Hon'ble Chairman in the Chair.)

**I. ప్రశ్నోత్తరాలు :**

MR. CHAIRMAN : Now, Question Hour. Question No.937.

**జంట నగరాల రోడ్లకు వైట్ టాపింగ్**

ప్రశ్న నెం.937(21)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు,
డాక్టర్ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి
ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులో దీర్ఘకాల మన్నికకు, మరింత ప్రామాణికతకు చెప్పుకోదగినవైన రోడ్ల వైట్ ట్యాపింగ్‌కి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలున్నాయా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) సదరు పనులను చేపట్టి, ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున రోడ్లు, భవనాల శాఖా మంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)

అ) అవునండీ.

ఆ) జీవిత కాల వ్యయంతో పోల్చుకుంటే ఈరోడ్లు తక్కువ వ్యయం, దీర్ఘకాలిక మన్నిక, నిర్వహణరహితమయినందున జిహెచ్‌యంసి హైదరాబాదు నగరంలో రోడ్లను వేయడానికి వైట్ ట్యాపింగ్ టెక్నాలజీని అనుసరించాలని ప్రతిపాదిస్తున్నది.

ఇ) పనులను దశలవారీగా చేపట్టడమవుతుంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ వైట్ ట్యాపింగ్ రోడ్లు నాణ్యమైనవనీ, ఖర్చు కొంచెం ఎక్కువైనా దీర్ఘకాలం మన్నికగా ఉంటాయని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. అంతేగాకుండా ఈరోడ్లు పర్యావరణహిత మైనవని చెప్పిన విషయాన్ని పత్రికలలో చూశాం. ఇంత నాణ్యమైనవని చెబుతున్నప్పుడు, ఈ రోడ్ల నిర్మాణానికి ఉపయోగించే సామగ్రి ఏమిటో చెప్పాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

## నిమ్స్‌లో అవకతవకలు

ప్రశ్న నెం.784(22) శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నిజాం వైద్య విజ్ఞాన సంస్థ(నిమ్స్)లో అనేక అవకతవకలు చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా;

ఆ) సి.టి.స్కాన్, ఎంఆర్ఐ, వెంటిలేటర్లు, యాంజియోగ్రాం వంటి ఇతర వైద్య పరికరాలు సక్రమంగా పని చేయని కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈవిషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ సి. లక్ష్మారెడ్డి):)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## కల్తీ ఆహార పదార్థాల నిరోధక చట్టం అమలు

ప్రశ్న నెం.832(23) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఆహార కల్తీ నివారణ చట్టానికి అనుగుణంగా హోటళ్లు/రెస్టారెంట్లలో వడ్డించే ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయడమవుతున్నదా;

ఆ) అయితే, 2014-15 సంవత్సరంలో నిర్వహించిన తనిఖీల వివరాలేమిటి;

ఇ) గ్రేటర్ హైదరాబాదు ప్రాంతంలో పని చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య ఎంత? ఏ సంస్థలను వారు తనిఖీ చేయాల్సి ఉంటుంది?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ సి. లక్ష్మారెడ్డి):

అ) అవునండీ.

ఆ) 2006, ఎఫ్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనల క్రింద రాష్ట్రంలో మొత్తం 440 హోటళ్లు/రెస్టారెంట్లను తనిఖీ చేయడం జరిగింది. జిల్లా వారీగా తనిఖీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరంగల్ 8, కరీంనగర్ 17, ఖమ్మం 44, ఆదిలాబాదు 32, రంగారెడ్డి 49, మహబూబ్‌నగర్ 16, నల్గొండ 57, నిజామాబాదు 30, మెదక్ 20, జిహెచ్‌యంసి పరిధిలో 90 తనిఖీ చేయడం జరిగింది. దీంట్లో 300 శాంపిల్స్ తీసుకుని వాటిని టెస్ట్‌కి పంపించడం జరిగింది. వాటిల్లో 195 unsafe అని రిజల్ట్ వచ్చింది. వీటిపై వివిధ స్థాయిల్లో చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది.

గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రస్తుతం నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పని చేస్తున్నారు. వారికి కేటాయించిన ప్రాంతంలో ఉన్న అన్ని ఆహార వ్యాపార సంస్థలను వారు తనిఖీ చేయాలి.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం - మెదక్, నిజమాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, కల్తీలపై ప్రభుత్వపరంగా సరైన చర్యలు తీసుకోవడం లేదనే ఉద్దేశ్యంతో ఈ ప్రశ్న వేయడం జరిగింది. ప్రధానంగా ఈరోజు ఆహారపదార్థాలు ఎక్కడ చూసినా, హోటళ్లలో చూసినా కల్తీ జరుగుతున్నటువంటి విషయం వాస్తవం. కాబట్టి మంత్రిగారు తన సమాధానంలో అవునండీ అని చెప్పారు.

హైదరాబాదు విషయానికి వస్తే - హైదరాబాదులో 18 సర్కిల్స్ ఉన్నాయి. కేవలం నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ మాత్రమే పని చేస్తున్నారు. తినుబండారాలు అమ్మే సంస్థలు, హోటళ్లు ఇతరత్రా మొత్తం లక్షకేంద్రాలున్నాయి హైదరాబాదులో. వీటికి సంబంధించి కేవలం నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ ఏవిధంగా బాధ్యత వహిస్తారు? ఆ నలుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు సుమారుగా 226 నమూనాలను సేకరించారు. వాటిల్లో 90శాతం నమూనాలకు సంబంధించి 220 కేసులు నమోదు చేశారు. ప్రతి వస్తువులో కల్తీ జరుగుతోంది. చివరికి మంచినీళ్లు కూడా కల్తీ జరుగుతున్న పరిస్థితి ఉంది. ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారు. మంచినూనెలో క్యాస్టర్ ఆయిల్ కలుపుతున్నారు. పండ్లను మాగబెట్టడానికి ఏవిధంగా క్యాల్షియం కార్బైడ్‌ను వాడుతున్నారనే విషయంపై మొన్ననే సభలో చర్చించాం. సరిపడ సంఖ్యలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం వల్ల కల్తీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదు. సరైన నిఘా కూడా లేదు. జిల్లాల్లో చూసినా, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చూసినా ఎక్కడా కూడా నిఘా ఉన్న ఉదంతం లేదు. ఆర్టీసి క్రాస్‌రోడ్డులో ఉన్న అభిలాష్ హోటల్‌లో మాంసాహారం కల్తీ అయినట్లుగా గుర్తింపబడినా సదరు హోటల్‌ను మూసేసిన ఉదంతం లేదు. నాలుగు రోజులు మూసేస్తారు, ఐదో రోజు మళ్లీ తెరుస్తున్నారు. ప్రభుత్వాన్ని కోరేదేమంటే - వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చర్యలేమైనా

చేపడతారా? ఫుడ్ ఇన్స్పెక్టర్లను సర్కిల్‌కి ఒకరు చొప్పున ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా? నిఘాకి సంబంధించి చర్యలు తీసుకుంటున్నారా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి.లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం ఉంది. ఈ డిపార్టుమెంటు ఏదైతే ఉందో అది గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పని చేయని పరిస్థితులను మనం చూశాం. ఫుడ్ ఇన్స్పెక్టర్లు హైదరాబాదు నగరంలో నలుగురు మాత్రమే ఉన్నారు. జిల్లా స్థాయిలో జిల్లాకి ఇద్దరు మాత్రమే ఉన్నారు. వీళ్ల సంఖ్యని పెంచి, వీళ్లకి వెహికిల్స్ ఇచ్చి, ఈ డిపార్టుమెంటును బలోపేతం చేసి, భవిష్యత్తులో జరుగుతున్న కల్తీని అరికట్టడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటాం, ఆ దిశగా కార్యక్రమాలు చేపడుతున్నాం.

## ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉచిత విద్య

ప్రశ్న నెం. 818(24) శ్రీ డాక్టర్ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి,
శ్రీ డి.రాజేశ్వరరావు...
ఎం.ఎల్.సి. లు

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉచిత విద్యను సమకూర్చాలని నిర్ణయించడమయిందా;

ఆ) ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను సరఫరా చేయాలని ప్రతిపాదించడమయిందా;

ఇ) అయితే, ఇందుకు సంబంధించి అయ్యే వ్యయాల వివరాలేమిటి?

ఉప ముఖ్యమంత్రి(విద్య) (శ్రీ కడియం శ్రీహరి):

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెండు సంవత్సరాల ఇంటర్మీడియేట్ కోర్సులు చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను సరఫరా చేయడం కోసం రూ.7,21,59,889/-ల వ్యయం, విద్యార్థులు చెల్లించిన గుర్తింపు రుసుం మాఫీ చేయడం వల్ల రూ.97.84లక్షలను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఖర్చు చేసింది.

డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, ఇంటర్మీడియేట్ బోర్డు విడిపోయిన తర్వాత ఇంటర్మీడియేట్ విద్యా విధానంలో ఏవైనా సంస్కరణలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందా? రెండు – గత ప్రభుత్వంలో అనేక కాలేజీలకు పర్మిషన్లు జీఓల రూపంలో ఇచ్చారు. అటువంటి కాలేజీలకు కొత్త భవనాలు లేవు, ఫ్యాకల్టీ లేదు, నాన్ టీచింగ్ స్టాఫ్ లేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. వాటిని బలోపేతం చేయడానికి కొత్త పోస్టుల మంజూరీ గానీ, కొత్త భవనాల ఏర్పాటుకు గానీ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటోందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి ఆదేశాల మేరకు, ఇంటర్మీడియేట్ విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకరావాలని, పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే అవకాశాలు కల్పించాలని, మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియేట్ విద్యలో ఇప్పటి వరకు వసూలు చేస్తున్న రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజును మాఫీ చేయడం జరిగింది. ఉచిత పాఠ్యపుస్తకాలను కూడా మేము సరఫరా చేయడం జరుగుతోంది. శ్రీమేధ వాళ్లు కూడా ఈ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ విషయంలో ప్రభుత్వానికి కొంత సహకారం అందజేస్తున్నారు. వాళ్ల సహకారంతో, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ బోర్డు నిధులతో 81వేల మంది మొదటి సంవత్సరం పిల్లలకి, 56 వేల మంది రెండో సంవత్సరం పిల్లలకి ఉచితంగా పుస్తకాలు అందజేయడం జరిగింది.

బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్‌లో అనేక సేవలను విద్యార్థులకు అందిస్తున్నాం. 22సేవలను ఆన్‌లైన్‌లో పెట్టాం. సమయం తగ్గించాలని, అవినీతి అక్రమాలకు అవకాశం లేకుండా ఇంటర్మీడియేట్ బోర్డు సేవలను ఆన్‌లైన్ క్రింద పెట్టి విద్యార్థులకు ఒక మంచి వెసులుబాటు కల్పించడం జరిగింది.

సభ్యులు రాజేశ్వరరెడ్డి గారు చెప్పినట్లుగా గత ప్రభుత్వాలు డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలను ఇబ్బడి ముబ్బడిగా మంజూరు చేయడం జరిగింది. పేపర్ వరకే మంజూరీ ఉంది గానీ ఆ జూనియర్ కళాశాలలకు కావలసిన ల్యాబ్ గానీ, స్టాఫ్ గానీ, వీటికి ఏ రకమైన శాంక్షన్స్ లేకుండానే ప్రారంభించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ బోర్డు పనితీరుని సమీక్షించి బోర్డు దగ్గర ఉన్న నిధులు, ఆర్ఐడియఫ్ నిధులను సమీకరించుకుని రూ. 140 కోట్లు ఇప్పటికే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడానికి విడుదల చేశాం. అందులో 26 కొత్త జూనియర్ కళాశాలలకి, 69 అదనపు తరగతి గదుల కొరకు, 266 టాయిలెట్ బ్లాకులకు, 163 కాజీలలో ఆర్వో ప్లాంట్స్‌కి, 36 కాలేజీలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కొరకు నిధులను విడుదల చేయడం జరిగింది. చాలా జూనియర్ కళాశాలల్లో

జూనియర్ లెక్చరర్స్ వేకెన్సీలున్నాయి. అందులో ప్రస్తుతం కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. ఎవరైతే కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌గా పని చేస్తున్నారో, వారికి సంబంధించి ఎలిజిబిలిటీని బట్టి, రోస్టర్, గైడ్‌లైన్స్ ఫాలో అయి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రస్తుతానికి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పర్మనెంట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో క్లాసులను సజావుగా నిర్వహిస్తున్నాం.

శ్రీ డి. రాజేశ్వరరావు(నామినేటెడ్): అధ్యక్షా, మంత్రిగారు చాలా మంచి సమాధానం ఇచ్చారు. ఎటువంటి మౌలికసదుపాయాలు లేకుండానే జూనియర్ కాలేజీలకు గతంలో అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. జీవితంలో విద్యార్థి దిశను, భవిష్యత్తుని నిర్ణయించేది ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కాబట్టి దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కొన్ని ప్రైవేటు కాలేజీలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి, అదొక దోపిడీ వ్యవస్థగా తయారైంది. మన ప్రభుత్వం ఉచితంగా విద్యనందిస్తోంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మంచి ఫలితాలు వచ్చాయి. కావున కాలేజీలకు సంబంధించి కూడా రెసిడెన్షియల్ కాలేజీలు పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో చాలా వరకు రెసిడెన్షియల్ కాలేజీలే ఉన్నాయి. కాబట్టి గవర్నమెంటులో కూడా పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలను ప్రతిపాదించాలని కోరుతున్నాను. ప్రతి మండల హెడ్‌క్వార్టర్‌లో ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే చాలా మందికి ప్రయోజకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్(ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వాన్ని, మంత్రిగారిని మేము అభిందిస్తున్నాం. ఈరోజు రాష్ట్రంలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ లేని పరిస్థితి, కనీస ఒక్క రెగ్యులర్ లెక్చరర్ కూడా లేనటువంటి కళాశాలలున్నాయి. మనం హామీ ఇచ్చాం కాబట్టి, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం చేపట్టండి. గతంలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్స్‌కి జీ.ఓ.నెం. 302 ప్రకారం జూనియర్ లెక్చరర్స్‌గా ప్రమోట్ కావడానికి 40శాతం కోటా ఉండేది. కానీ గత ప్రభుత్వం జీ.ఓ.నెం. 223ని జారీ చేసి, ఈ 302జీ.ఓ.ని రద్దు చేయడం జరిగింది. సీనియర్ స్కూల్ అసిస్టెంట్లను జె.యల్ గా తీసుకోవడం, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేసినట్లయితే జూనియర్ కళాశాలల వ్యవస్థ బాగు పడుతుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యం.శ్రీనివాసరెడ్డి(నామినేటెడ్): అధ్యక్షా, ఇంటర్మీడియేట్ చదివే పిల్లలకు పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు ఇస్తామని ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు, ఎప్పుడు ఇస్తారు? ఐదారు గ్రామాలకు ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తామని మన మేనిఫెస్టోలో చెప్పాం, వాటిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? నాకు తెలిసినంత వరకు మన దగ్గర ఉన్న క్వాలిఫైడ్ స్టాఫ్ ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో లేదు. అయినా మన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరడానికి విద్యార్థులు ఎందుకు వెనకంజ వేస్తున్నారు? వాస్తవ కారణాలేమిటి? మౌలిక సదుపాయాలు లేకా, ల్యాబ్ సదుపాయాలు లేకనా, సరైన సూపర్‌విజన్ లేకనా? కారణాలేమిటో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: మంత్రిగారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, రెండు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకు అభినందిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యను అందిస్తామనే నమ్మకాన్ని కలిగించారు. ఎన్నికల ప్రణాళికలో పొందుపరచినట్లుగా, ఆ నమ్మకాన్ని ధృవీకరించేటట్లుగా మంత్రిగారి చర్యలున్నాయి, చాలా సంతోషం. ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం కూడా చాలా సంతోషించదగ్గ విషయం. ఈ రెండు చర్యల వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏమైనా పెరిగిందా? ఎందుకంటే ఇంత ఖర్చు చేశాం, ఖర్చు చేసినపుడు ఏమైనా ఫలితం ఉండాలి కదా! ఎంతమంది విద్యార్థులు అధికంగా ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరారు? జూనియర్ కళాశాలల్లో ఎన్ని ఖాళీలున్నాయి, వాటిల్లో ఎన్ని డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా భర్తీ చేయబోతున్నారు, ఎన్ని ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేస్తారు? ఇంత పెద్ద క్వశ్చన్ అడుగుతున్నందుకు క్షమించాలి. ఎందుకంటే అందరూ ఎదురుచూస్తున్నారు. మా కడియం శ్రీహరి గారు మంత్రిగా వచ్చారు, మా జూనియర్ లెక్చరరే మినిష్టర్ అయ్యారు, మాకేమైనా వస్తుందని ఎంతోమంది ఎదురు చూస్తున్నారు. ఎంత మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఉన్నారు, ఎప్పటిలోగా వారిని రెగ్యులరైజ్ చేస్తారు?

మిస్టర్ ఛైర్మన్: దయచేసి సభ్యులు ఒక విషయాన్ని గమనించాలి. మీరు ఏ ప్రశ్ననైతే వేశారో దానికి సిద్ధమై సమాధానం చెబుతారు. ఇప్పుడు మీరు ఈవిధంగా అడిగే అనుబంధ ప్రశ్నలకి మంత్రిగారి దగ్గర సమాధానం ఉంటుందా లేదా అన్నది కూడా గుర్తించాలి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: మంత్రిగారి మీద అంత భరోసా వుంది. అన్ని విషయాల మీద రాటు తేలిన మంత్రి. ఏ విషయాన్ని అయినా సునాయసంగా చెప్పగలరు. కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేసే ప్రక్రియ ఎప్పటిలోగా పూర్తి

అవుతుంది? డైరెక్టు రిక్రూట్‌మెంటుకి సంబంధించి ఎప్పటిలోగా నోటిఫికేషన్ జారీ అవుతుంది? ఉన్న ఖాళీలను ఏ రూల్స్ ప్రకారం ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేసే అవకాశం ఉంది? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

**10.40 ఉ.** శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ డి. రాజేశ్వర్ రావు గారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెచ్చారు. దాదాపు అన్ని మండల కేంద్రాలల్లో జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఎక్కడైనా మండల కేంద్రాల్లో లేకపోతే అక్కడ ఏవిధంగా తీసుకురావాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలుగా మారుస్తే విద్యార్థులకు ఇంకా ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందనే ప్రతిపాదన కూడా తెచ్చారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం అమలు చేయబోతున్న కేజీ టు పీజీ విద్యావిధానంలో +2 stage, అంటే ఇంటర్‌మీడియెట్ స్టేజీ అంతా కూడా రెసిడెన్షియల్ పద్ధతిలోకే తీసుకురావాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. తప్పకుండా దానిని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్ మరియు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేయాలని, వారు ఎంతమంది ఉన్నారనేది కూడా అడిగారు. వాస్తవంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువమంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ ఉన్నారు. వారు దాదాపు 3796మంది వరకు ఉన్నారు. వారు పోను, 99మాత్రమే జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే ఈ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్ అందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానికి అనుగుణంగా రెగ్యులరైజేషన్ గైడ్‌లైన్స్‌ని తయారు చేయమని జీఏడి సర్వీసెస్ వారికి ఆదేశాలివ్వడం జరిగింది. ఆ జీఏడి సర్వీసెస్ నుండి Detailed Guidelines రాగానే కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ యం. శ్రీనివాస్ రెడ్డి ఉచిత పుస్తకాల సరఫరా గురించి అడిగారు. నాకు తెలిసి అన్ని జూనియర్ కళాశాలల్లో కూడా మొదటి, రెండవ సంవత్సరాల విద్యార్థులందరికీ కూడా ఉచితంగా పుస్తకాలను సరఫరా చేయడం జరిగింది. అలాగే ఈ ఉచితంగా పుస్తకాలను సరఫరా చేయడం ద్వారా విద్యార్థుల సంఖ్య కూడా గత సంవత్సరాలతో పోల్చుకున్నప్పుడు పెరిగింది. 2013-14కి 66,000మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోగా, 2014-15వ సంవత్సరానికి గాను 68,000మంది అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. 2015-16వ సంవత్సరానికి గాను 81,500మంది అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అంటే, ఈ ఉచిత పుస్తకాల పంపిణీ మొదలైన తరువాత దాదాపుగా 13,000 మంది విద్యార్థులు పెరగడం జరిగింది.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ల నుండి జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతులు పొందేందుకు 302జీఓ ప్రకారంగా గతంలో 40శాతం అవకాశం ఉండేది. గత ప్రభుత్వం ఒక దొంగ జీఓ 323ని తీసుకువచ్చి, ఆ ఛానల్‌ను ఆపివేయడం జరిగింది. దయచేసి గౌరవ మంత్రివర్యులు సమాధానమివ్వాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో Regular Principals నియామకం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. త్వరలోనే పదోన్నతులు కల్పించాలని ఆలోచిస్తున్నాము. గతంలో ఉన్న వెసులుబాటును గత ప్రభుత్వమే రద్దు చేసింది. దానిని పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. దానిని పూర్తిగా examine చేసిన తరువాతనే నిర్ణయం ఏమిటనేది చెప్పగలుగుతాము.

## రాష్ట్రంలో సూక్ష్మ మరియు బిందు సేద్యం

ప్రశ్న నెం.888(25) శ్రీ కొంపల్లి యాదవరెడ్డి,
డా.మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,
శ్రీ డి.రాజేశ్వర్ రావు,
ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో సూక్ష్మ/బిందు సేద్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కట్టుబడివున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సూక్ష్మ/బిందు సేద్యం క్రింద సాగు అవుతున్న భూమి విస్తీర్ణం ఎంత;

ఇ) సదరు సాగుకు సమకూర్చిన సబ్సిడి ఎంత, ఎంతమంది రైతులు లబ్ధి పొందారు?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ):

అ) అవునండీ.

ఆ) ఇప్పటివరకు సూక్ష్మ సేద్యం క్రింద 5.33 లక్షల హెక్టార్లను వర్తింపు చేయగా అందులో బిందు సేద్యం క్రింద 3.92లక్షల హెక్టార్ల

ప్రాంతాన్ని, తుంపర సేద్యం క్రింద 1.41లక్షల హెక్టార్ల ప్రాంతాన్ని వర్తింపు చేయడమయింది.

ఇ) ఇప్పటివరకు రూ.2424.80కోట్ల సబ్సిడీ మొత్తంతో తెలంగాణ రాష్ట్రంలో సూక్ష్మ సేద్యం ప్రాజెక్టు ద్వారా 5.56లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.

శ్రీ డి. రాజేశ్వర్ రావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి సరిపడా కూరగాయలు కావాలని డ్రిప్ ద్వారా రైతులు మంచి పంటలు పండించుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. నాలుగు నెలల క్రితం గౌరవ మంత్రి వర్యులు ఏదైతే నిర్ణయం తీసుకున్నారో, దానితో రైతులకు మంచి పంటలు పండాయి. దొండకాయలు కిలోకి రూ.20/- నుండి రూ.30/- రేటు ఉండాల్సినవి ఇప్పుడు మార్కెట్‌లో కిలోకి రూ.5-లకిస్తున్నాయి. కాకరకాయలు, టమాటల ధరలు కూడా అదేరీతిలో తగ్గాయి. ఆశించిన దానికన్నా ఎక్కువ పంటలు రావడం జరిగింది. అటువంటప్పుడు ఎక్కువ పండిన పంటను గానీ అలాగే పండ్లను గానీ స్టోరేజ్ చేసుకోవడానికి ఏవైనా ఏర్పాట్లు చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. పాల ఉత్పత్తులు కూడా బాగా పెరిగిన విషయం చెప్పారు గౌరవ మంత్రివర్యులు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిలో కూడా కొంత వాస్తవం ఉంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో రైతులు పండించే పంటలు రాష్ట్ర అవసరాల్లో కేవలం 15 నుండి 20శాతం మాత్రమే ఉంది. ఎక్కువ సరకు మహారాష్ట్ర, కర్ణాటక మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి దిగుబడి అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈయొక్క డ్రిప్, స్ప్రింక్లర్ మరియు పాలీ హౌజ్‌ల ద్వారా ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌కి గానీ మిగతా వాటి క్రింద వేసేటువంటి పైపులకి రాయితీలు ఇవ్వబడతాయి. ఈరోజు తెలంగాణలో ఎంతమంది అయితే కూరగాయలు తింటున్నారో దానికి సరిపడా కూరగాయలు పండించాలనే సంకల్పంతో ఈ నిర్ణయాలు తీసుకున్నాము.

కూరగాయలు, పండ్లు, మరియు పూలు ఎక్కడ పడితే అక్కడ పండించకుండా, ఎవరంటే వారు పండించకుండా మనకు ఎంత అవసరం ఉంటుంది, ఇతర రాష్ట్రాల నుండి మనం ఎంత దిగుమతి చేసుకుంటున్నాము అనేటువంటి లెక్కలు తీసి క్రాప్ కాలనీలు తయారు చేస్తున్నాము. ఇది గతంలో లేదు. కూరగాయల క్రాప్ కాలనీలు, పండ్ల క్రాప్ కాలనీలు మరియు పూల క్రాప్ కాలనీలను తయారు చేసి, ఆ కాలనీల వారిగా ఎక్కడ ఏ ఉత్పత్తి చేయాలనే విషయాలను పరిగణలోకి తీసుకొని భారీ సబ్సిడీతో ఈ డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నాము. ఎస్సీ/ఎస్టీ వారికైతే 100శాతం, బీసీలకు 90శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఇతరులకు 80శాతం సబ్సిడీలు ఇస్తున్నాము.

గతంలో ఒక హెక్టారుకి రూ.1లక్ష మాత్రమే సబ్సిడీ ఇచ్చేవారు. ఇప్పుడు ఒక హెక్టారు విస్తీర్ణాన్ని 5హెక్టార్లకి పెంచి రూ.6లక్షల సబ్సిడీ ఇస్తున్నాము. కాబట్టి, ఈరోజు రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాము. దీనిని ఇంకా పెద్దఎత్తున తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రాంతంలో ఎంతైతే కూరగాయలు అవసరం ఉంటాయో అన్ని కూరగాయలు పండించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## డి.ఇ.ఓ. మరియు ఎం.ఇ.ఓ. ఉద్యోగాల ఖాళీలు

ప్రశ్న నెం. 847(26) శ్రీ ఎన్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్యా శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) డి.ఇ.ఓ., ఎం.ఇ.ఓ. పదవులు అనేకం ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా, అయితే, మంజూరైన పదవులు, ఖాళీల వివరాలేమిటి?

ఆ) పై స్థాయి వద్ద అధిక సంఖ్యలో ఖాళీ పదవులు ఉన్నందున విద్యా విధానం, విద్యార్థి వర్గం తీవ్రంగా ప్రభావితమవుతున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి గారు) .

అ) 12 జిల్లా విద్యాధికారుల పదవులకు గాను 10 పదవులను భర్తీ చేయడమయింది. మంజూరైన 464 మండల విద్యాధికారుల పదవులకు గాను 420 పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఆ) లేదండీ. మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారుల ఖాళీ పదవులకు పూర్తి అదనపు బాధ్యతల ఏర్పాటును చేయడమయింది.

ఇ) డి.ఇ.ఓ., ఎం.ఇ.ఓ. పదవుల ఖాళీలను పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేయవలసివుంది. సంబంధిత సర్వీసు నియమావళి గౌరవ సుప్రీంకోర్టు విచారణలో వున్నందున ఇటీవల వరకు ఎంఇఓలకు సంబంధించిన పదోన్నతులను చేపట్టలేదు. ఈ విషయంలో గౌరవ సుప్రీంకోర్టు 30-9-2015న ఉత్తరువులను జారీచేసింది. ఉత్తరువు కాపీ ఇంకా అందవలసి ఉంది, అందిన వెంటనే ప్రభుత్వం తదుపరి చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, ఈరోజు ఎంఈఓలు గానీ, డిప్యూటీ డీఈఓ ఖాళీలు ఉండడానికి ముఖ్య కారణాలు ఏకీకృత సర్వీసు నిబంధనలు లేకపోవడం. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది గనుక, తెలంగాణ ఉపాధ్యాయుల సర్వీసు నియమ నిబంధనలు రూపొందించే ఆలోచన ఉన్నదా? లేదా కొత్త సర్వీసు నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కామన్ సర్వీస్ రూల్స్ ప్రతిపాదనలని కేంద్ర ప్రభుత్వానికి పంపితే శాసనసభ, శాసనపరిషత్తు తీర్మానం చేసి పంపించేందుకు వారిని ఆదేశించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ, శాసనపరిషత్తులు తీర్మానం చేసి పంపించిన విషయాలు మనందరికీ తెలిసిన విషయమే. అందుకని ఈ ఏకీకృత సర్వీసు నియమ నిబంధనలపైనా ఈ సమావేశాల్లోపే శాసనసభ, శాసనపరిషత్తులో తీర్మానం చేసే ఆలోచన ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏకీకృత నియమ నిబంధనలు సాధించినట్లయితే విద్యావ్యవస్థలో ఉన్నటువంటి జూనియర్ లెక్చరర్స్ పదోన్నతులు గానీ, అదేవిధంగా డైట్ కళాశాలల్లో కూడా చాలా ఖాళీలున్నాయి. అందుకని ఎం.ఈ.ఓ.లు, డిప్యూటీ డి.ఈ.ఓ.లు మరియు డైట్ కళాశాలల్లో ఉన్నటువంటి ఖాళీలన్నీ కూడా భర్తీ అయ్యేటువంటి అవకాశం ఉంది. కాబట్టి, ఏకీకృత సర్వీసు నియమ నిబంధనలపైన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియజేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా సెప్టెంబరు 30న సుప్రీంకోర్టు తీర్పు రావడం జరిగింది. అధ్యక్షా, ప్రశ్నలో డిఇఓ అని ప్రింటైంది, అది డిఇఓ కాదు అధ్యక్షా డిప్యూటీ డిఇఓ అని రావాలి. ఇందులో రెండు అంశాలను జడ్జిగారు ప్రస్తావించడం జరిగింది. ఒకటి, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలని చెబుతూ పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులని కలిపి Unified Service Rules frame చేయమని కేంద్ర ప్రభుత్వానికి డైరెక్షన్స్ ఇచ్చారు. అందుకని ఈ ఏకీకృత సర్వీసు నియమ నిబంధనల పైన ఈ సమావేశాల్లోనే తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి ఫైల్ పంపించాలని శాసనసభలో గౌరవ సభాపతి గారికి మరియు ఇక్కడ(శాసనపరిషత్తులో) మీద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. అందుకని ఈ ఏకీకృత సర్వీసు నిబంధనలు వస్తేనే, ఎం.ఈ.ఓ.లు గానీ, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పదవుల ఖాళీలు భర్తీ అవుతాయని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పు కాపీ ఇంకా ప్రభుత్వానికి అందులేదు ఉంది. ఆ తీర్పు కాపీని పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఏరకమైన నిర్ణయం తీసుకుంటే అది ఉపయోగకరంగా ఉంటుందో ఆ నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఏకీకృత సర్వీసు నియమ నిబంధనలకు సంబంధించినంతవరకు ప్రభుత్వం అనుకూలంగానే గతంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే సుప్రీంకోర్టు దానికి భిన్నంగా తీర్పు వెలువరించింది. ఏదేమైనా సభ్యులు కోరినట్లుగా శాసనసభలో మరియు శాసనపరిషత్తులో కూడా ఏకీకృత సర్వీసు నిబంధనలకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులు తెలియజేయడం జరిగింది. త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈవిషయం తెలియజేసి వారి ఆదేశాలను తీసుకొని ఈ సమావేశాల్లోనే శాసనసభ మరియు శాసనపరిషత్తులో ఏకీకృత సర్వీసు నియమ నిబంధనల పైన తీర్మానం పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## చేతి వృత్తి పనివారలకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం.811(27) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో చేతివృత్తులవారి ప్రయోజనం కోసం ఆర్థికసహాయ పథకాన్ని అమలుపరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, లబ్ధిదారుల జిల్లావారీ వివరాలు ఏమిటి;

ఇ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పథకాన్ని అమలుపర్చడం కోసం విడుదల చేసిన నిధుల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ జోగు రామన్న ):

అ) అవునండీ.

ఆ) 2014-15 సంవత్సరానికి లబ్ధిదారుల జిల్లావారీ వివరాలను (వెనుకబడిన తరగతుల సంస్థ, 10 వెనుకబడిన తరగతుల సమాఖ్యలు) అనుబంధం ఐ, ఐఐ – ఐఐఐ లో ఇందువెంట జతపరచడమయింది.

ఇ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పథకాన్ని అమలుపర్చడం కోసం 2వ త్రైమాసికం వరకు రూ.145.71కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

## తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ

### అనుబంధం – I

జిల్లాల మరియు పథకాల వారీగా 2014-15 సం॥లో తేది.31.08.2015 వరకు విడుదల చేయబడిన వివరములు

(రూ. కోట్లలలో)

| క్రం.సం. | జిల్లా పేరు | వార్షిక ప్రణాళిక | మార్జిన్ మనీ | రాజీవ్ అభ్యుదయ యోజన | మొత్తము | ఇంకా విడుదల చేయవలసినది |
|---|---|---|---|---|---|---|
| | | భౌతిక | భౌతిక | భౌతిక | భౌతిక | భౌతిక |
| 1 | ఆదిలాబాదు | 983 | 42 | 68 | 110 | 873 |
| 2 | హైదరాబాదు | 472 | 0 | 506 | 506 | -34 |
| 3 | కరీంనగర్ | 1783 | 405 | 302 | 707 | 1076 |
| 4 | ఖమ్మం | 758 | 337 | 170 | 507 | 251 |
| 5 | మహబూబ్ నగర్ | 1782 | 426 | 103 | 529 | 1253 |
| 6 | మెదక్ | 1227 | 591 | 206 | 797 | 430 |
| 7 | నల్గొండ | 1479 | 401 | 117 | 518 | 961 |
| 8 | నిజామాబాదు | 980 | 380 | 159 | 539 | 441 |
| 9 | రంగారెడ్డి | 1459 | 586 | 107 | 693 | 766 |
| 10 | వరంగల్ | 1469 | 614 | 314 | 928 | 541 |
| | మొత్తం | 12392 | 3782 | 2052 | 5834 | 6558 |

జోగు రామన్న
గౌరవనీయులైన మంత్రివర్యులు
అటవీ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమము

## తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ

### అనుబంధం – II

జిల్లాల మరియు పథకాల వారీగా 2014-15 సం॥లో తేది.31.08.2015 వరకు విడుదల చేయబడిన వివరములు

(రూ. కోట్లలలో)

| క్రం.సం. | జిల్లా పేరు | వార్షిక ప్రణాళిక | మార్జిన్ మనీ | రాజీవ్ అభ్యుదయ యోజన | మొత్తము | ఇంకా విడుదల చేయవలసినది |
|---|---|---|---|---|---|---|
| | | ఆర్థిక | ఆర్థిక | ఆర్థిక | ఆర్థిక | ఆర్థిక |
| 1 | ఆదిలాబాదు | 2.70 | 0.22 | 0.39 | 0.61 | 2.09 |
| 2 | హైదరాబాదు | 1.30 | 0.00 | 3.31 | 3.31 | -2.01 |
| 3 | కరీంనగర్ | 4.90 | 1.12 | 0.91 | 2.03 | 2.87 |
| 4 | ఖమ్మం | 2.08 | 0.93 | 0.49 | 1.42 | 0.66 |
| 5 | మహబూబ్ నగర్ | 4.90 | 1.10 | 0.33 | 1.42 | 3.48 |
| 6 | మెదక్ | 3.37 | 1.75 | 0.76 | 2.52 | 0.85 |
| 7 | నల్గొండ | 4.06 | 1.06 | 0.39 | 1.45 | 2.61 |
| 8 | నిజామాబాద్ | 2.70 | 1.08 | 0.53 | 1.61 | 1.09 |
| 9 | రంగారెడ్డి | 4.01 | 1.41 | 0.37 | 1.78 | 2.23 |
| 10 | వరంగల్ | 4.03 | 2.23 | 1.23 | 3.46 | 0.57 |
| | మొత్తం | 34.06 | 10.90 | 8.70 | 19.61 | 14.44 |

జోగు రామన్న
గౌరవనీయులైన మంత్రివర్యులు
అటవీ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమము

అనుబంధం - III

2014-15 సంవత్సరము నందు తేది 15.09.2015 వరకు (10) వెనుకబడిన తరగతుల సమాఖ్యల నుండి విడుదల చేయబడిన సబ్సిడి

(రూ. లక్షలలో)

| [illegible] | [illegible] | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | [illegible] | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1 | [illegible] | 0 | 0.00 | 58 | 14.50 | 198 | 49.50 | 30 | 7.50 | 24 | 6.00 | 57 | 14.25 | 54 | 13.50 | 137 | 34.25 | 157 | 39.25 | 24 | 6.00 | 739 | 184.75 |
| 2 | [illegible] | 0 | 0.00 | 86 | 21.50 | 234 | 58.50 | 0 | 0.00 | 35 | 8.75 | 55 | 13.75 | 15 | 3.75 | 70 | 17.50 | 40 | 10.00 | 10 | 2.50 | 545 | 136.25 |
| 3 | [illegible] | 0 | 0.00 | 56 | 14.00 | 70 | 17.50 | 28 | 7.00 | 0 | 0.00 | 87 | 21.75 | 0 | 0.00 | 28 | 7.00 | 44 | 11.00 | 0 | 0.00 | 313 | 78.25 |
| 4 | [illegible] | 0 | 0.00 | 21 | 5.25 | 193 | 48.25 | 3 | 0.75 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 15 | 3.75 | 0 | 0.00 | 232 | 58.00 |
| 5 | [illegible] | 0 | 0.00 | 0 | 0.00 | 1138 | 278.95 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 1138 | 278.95 |
| 6 | [illegible] | 63 | 15.75 | 0 | 0.00 | 0 | 0.00 | 30 | 7.50 | 0 | 0.00 | 0 | 0.00 | 105 | 26.25 | 45 | 11.25 | 136 | 34.00 | 67 | 16.75 | 446 | 111.50 |
| 7 | [illegible] | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 10 | 2.50 | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 | 10 | 2.50 |
| 8 | [illegible] | 0 | 0.00 | 45 | 11.25 | 361 | 90.25 | 103 | 25.75 | 71 | 17.75 | 169 | 42.25 | 0 | 0.00 | 28 | 7.00 | 83 | 20.75 | 12 | 3.00 | 872 | 218.00 |
| 9 | [illegible] | 0 | 0.00 | 86 | 21.50 | 102 | 25.50 | 14 | 3.50 | 94 | 23.50 | 133 | 33.25 | 30 | 7.50 | 317 | 79.25 | 98 | 24.50 | 11 | 2.75 | 885 | 221.25 |
| 10 | [illegible] | 0 | 0.00 | 15 | 3.75 | 123 | 30.75 | 0 | 0.00 | 21 | 5.25 | 78 | 19.50 | 0 | 0.00 | 118 | 29.50 | 0 | 0.00 | 63 | 15.75 | 418 | 104.50 |
| | Total | 63 | 15.75 | 367 | 91.75 | 2419 | 599.20 | 208 | 52.00 | 245 | 61.25 | 579 | 144.75 | 214 | 53.50 | 743 | 185.75 | 573 | 143.25 | 187 | 46.75 | 5598 | 1393.95 |

జోగు రామన్న,
గౌరవనీయులైన మంత్రివర్యులు
అటవీ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమము

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గ్రామాల్లో వృత్తి పని వారు ఎవరైతే ఉన్నారో వారికి ఉపాధి లేకపోవడం వల్ల పట్టణాలకు వలసపోతున్న విషయం మనందరికి తెలిసినదే. వారికి ప్రభుత్వ పరంగా ఏవైతే రాయితీలు ఇస్తున్నారో, ఆ రాయితీలు సరిగ్గా ఆ వృత్తిదారులకు అందడం లేదు. మంత్రి గారు ఇచ్చినటువంటి అన్సర్‌లో చూసినట్లయితే గౌడ కులస్థులకు, యాదవులకు సముచితమైనటువంటి రాయితీలు ఇచ్చినట్లుగా ఈ స్టేట్‌మెంట్‌లో లేదు. కేవలం రజక సమాఖ్య వారికి, నాయి బ్రాహ్మణులకు, వడ్డెర సమాఖ్య వారికి సగర, ఉప్పర వారికి, వాల్మీకి బోయవారికి, కృష్ణబలిజ, పూసల వారికి బట్రాజు సమాఖ్య వారికి విశ్వ బ్రాహ్మణుల వారికి కుమ్మరి వారికి మేదర వారికి మాత్రమే ఆర్థిక రాయితీలు ఇస్తున్నట్లుగా కనబడుతుంది. వెనుకబడిన తరగతులల్లో ఇంకా ఎంతోమంది ఉన్నారు. వారికి ఎటువంటి రాయితీలు రావడం లేదు. గ్రామాల్లో యాదవులు, కుర్మవారు ఎక్కువగా ఉంటారు. కుర్మవారికి వ్యవసాయ శాఖ తరుపున గొర్రెల పెంపకానికి ఏమిస్తున్నారో లేదో గానీ, వెనుకబడిన తరగతుల ద్వారా వారికి మాత్రం ఎటువంటి రాయితీలు రావడం లేదు. వారు కూడా సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. కాబట్టి ఆ వర్గాలకు కూడా రాయితీలు ఇచ్చేవిధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈరోజు వార్తా పత్రికల్లో చూస్తే వారికి 80శాతం రాయితీలివ్వాలని వచ్చింది. ఇది వాస్తవమేనా? ముఖ్యంగా ఈరోజు చేతి వృత్తుల పనివారు గత ప్రభుత్వాల హయాంలో చాలా నష్టపోయారు. ఒకవేళ బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ వారికి నిధులు మంజూరు చేయకుండా అన్యాయం చేయడం జరిగింది. అదేవిధంగా బిసీలకు 10 నుండి 12వరకు ఫెడరేషన్స్ ఉన్నాయి. గీత కార్మికులను బీసీ కార్పోరేషన్‌లో ఏమైనా కలిపారా అనే విషయాలను గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. 80శాతం సబ్సిడీ ఇస్తే చేతి వృత్తుల వారికి చాలా మేలు చేసిన వారం అవుతాము. ఒకవేళ 80శాతం రాయితీలు ఇవ్వడమనేది నిజమైతే నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దుబాయ్, మస్కట్‌లాంటి దేశాలకు వెళ్లే వలసలు ఆపాలంటే, గ్రామాల్లో ఉన్నటువంటి చేతి వృత్తుల వారిని, కుల వృత్తుల వారిని ఎలా ఆదుకుంటే వారి వలసలు ఆపగలుగుతామనే విషయంపై మంత్రిగారు తెలియజేయాలని, గీత కార్మికులకు మరియు కుల వృత్తుల వారికి కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయిస్తున్నామో తెలియజేయాలని కోరుకుంటున్నాను.

**11.00 ఉ.** శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యుడు గంగాధర్ గౌడ్ గారు అడిగినట్లు, ఎవరైతే చేతి వృత్తుల కులాల వారు

ఉన్నారో, వారికి కార్పోరేషన్ నుంచి ఎన్ని డబ్బులు కేటాయిస్తున్నామని అడగడం జరిగింది. యాదవులు గాని, బిసిలో ఉన్నటువంటి అన్ని కులాల చేతివృత్తుల కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇంకొక విషయమేమిటంటే, యాదవుల గురించి, గౌడ కులస్థుల గురించి ఇప్పుడే అడగడం జరిగింది. గౌడ కులస్థులకు కూడా 2015-16 సంవత్సరాలల్లో 9 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అంతేకాకుండా యాదవులకు కూడా పశు సంవర్ధక శాఖ ద్వారా రాయితీలు కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఏదైతే 29 కార్పోరేషన్ ద్వారా అన్ని కులాల వారికి ఇవ్వడం జరిగింది.

(రైతు రుణాలు మాఫీ చేయాలి... రైతు రుణాలు మాఫీ చేయాలి... రైతు రుణాలు మాఫీ చేయాలని గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతర కాంగ్రెస్ శాసనపరిషత్ సభ్యులైన శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు తదితరులు వెల్‌లోకి వచ్చి ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేయనీయండి. క్వశ్చన్ అవర్‌కు అంతరాయం కలిగించొద్దు. దయచేసి మీరు కూర్చొండి. క్వశ్చన్ అవర్‌ను పూర్తి కానివ్వండి.

శ్రీ జోగు రామన్న : బిసి కులాల అందరికి కూడా లక్ష వరకు తీసుకున్నటువంటి లోన్లను 80 శాతం సబ్సిడీ పెంచడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఎంతో అనుభవం ఉన్నటువంటి నాయకులు సభా సంప్రదాయాన్ని పాటించమని విజ్ఞప్తి చేస్తున్నాను. Please co-operate with the Chair….

శ్రీ జోగు రామన్న : మనం లక్ష వరకు తీసుకున్నటువంటి లోన్లను 60 శాతం వరకు కూడా ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి, గౌరవ సభ్యులు అడిగినట్లు గౌడ కులస్థులకు, యాదవ కులస్థులకు కూడా 2015, 2016 సంవత్సరాలలో రాయితీ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ గారు మీకు ఎంతో అనుభవం ఉంది. క్వశ్చన్ అవర్‌కు అంతరాయం కలిగించొద్దు. దయచేసి క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేయనీయండి.

(అంతరాయం)

(రైతు రుణాలు మాఫీ చేయాలి... రైతు రుణాలు మాఫీ చేయాలి... రైతు రుణాలు మాఫీ చేయాలని గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతర కాంగ్రెస్ శాసనపరిషత్ సభ్యులైన శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు తదితరులు వెల్‌లోకి వచ్చి ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు.)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను లీడర్ ఆఫ్ అపోజిషన్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వీరు హౌస్ అడ్జెర్న్ అయిన తర్వాత బయటికి వెళ్లారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నపుడు మధ్యలో వచ్చారు. ప్రశ్నోత్తరాలు జరగనివ్వండి. తర్వాత మీకు అభ్యంతరాలు ఉంటే వాటిని అడగండి. కానీ, మధ్యలో వచ్చి ఈ రకంగా డిస్టర్బ్ చేయడం పద్ధతి కాదు అని చెప్పి మేము కోరుతున్నాము అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి... మధ్యలో వచ్చి క్వశ్చన్ అవర్‌కు అంతరాయం కలిగించొద్దు. గతంలో మంత్రిగా చేసిన అనుభవం ఉంది. దయచేసి మీరు కో-ఆపరేట్ చేయండి. ప్లీజ్...... మీరు కూర్చోండి.... మీరే ప్రశ్నలిచ్చారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : రెండు రోజుల చర్చ తర్వాత ప్రభుత్వం సవివరమైనటువంటి జవాబు చెప్పింది. ఆ జవాబు మీరు విన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగారు రెండున్నర గంటలు జవాబు చెప్పారు. అయినప్పటికి కూడా మీకు సంతృప్తి లేకపోతే దానికి వేరే పద్ధతి ఉంది. కానీ క్వశ్చన్ అవర్‌ను, సభా సంప్రదాయాన్ని పాటించకుండా ఇంత అనుభవం ఉండి, ఇన్ని రోజులు మీరు ఢిల్లీలో మంత్రిగా పనిచేశారు. అయినప్పటికీ కూడా ఈ పద్ధతి పాటించడం సవ్యంగా లేదు. దయచేసి కో- ఆపరేట్ చేయండి... ప్లీజ్...

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వమే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రెండు రోజులు చర్చలు జరిపి ప్రభుత్వం తీసుకుంటున్న........

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సభలో పాల్గొని చర్చకు సిద్ధంగా ఉండండి. ప్రజలకు సహకరించండి. సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయండి. లేని పక్షంలో సభను మీరు కమాండ్ చేయలేరు. ప్లీజ్..... ఒక్క నిమిషం ప్రభాకర్ గారు... సభను ఏ ఒక్కరు కమాండ్ చేయలేరు.

సభను మీరు నడిపించలేరు, ఆటంకపరుస్తామనే పద్ధతి మంచిది కాదు. రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా రైతుల ఆత్మహత్యల గురించి మనం చర్చించుకున్నాము. రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల ఆత్మహత్యలను ఆపడానికి, ఏ రకమైన చర్యలు తీసుకున్నదో చాలా స్పష్టంగా చెప్పింది. స్వల్పకాలిక చర్యలు, దీర్ఘకాలిక చర్యలను చాలా వివరంగా చెప్పాము.

**II. సభా కార్యక్రమం :**

## కాంగ్రెస్ పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

మిస్టర్ ఛైర్మన్ : గౌరవనీయ తుమ్మల నాగేశ్వరరావుగారిని మోషన్ మూవ్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(అంతరాయం)

(At 11.05 a.m., the Hon'ble Members belonging to the Indian National Congress and the Hon'ble Member belonging to the Bharatiya Janata Party entered the well holding placards displaying *SHAME SHAME – ONE FARMER SUCIDE IN EVERY THREE HOURS*|)

—interruption—-

SRI TUMMALA NAGESWARA RAO: Chairman sir, I beg to move:

"That under sub rule 1 of Rule 308 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council, the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for the rest of the Session:

Sri Mohammed Ali Shabbir

Sri Ponguleti Sudhakar Reddy

Sri M.S. Prabhakar Rao

Sri Farooq Hussain

Smt Akula Lalitha

Sri N. Ramachandra Rao"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That under sub rule 1 of Rule 308 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council, the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for the rest of the Session":

Sri Mohammed Ali Shabbir

Sri Ponguleti Sudhakar Reddy

Sri M.S. Prabhakar Rao

Sri Farooq Hussain

Smt Akula Lalitha

Sri N. Ramachandra Rao"

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Chairman were suspended from the service of the House for the rest of the Session.

—interruption—

(At that juncture, the Hon'ble Members belonging to Indian National Congress and the Hon'ble Member belonging to the Bharatiya Janata Party left the House amidst sloganeering)

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు వారికి శాసనసభలో శాసన మండలిలో ప్రభుత్వం పక్షాన సమాధానం చాలా స్పష్టంగా ఇచ్చాము. అక్కడ స్వయాన గౌరవ ముఖ్యమంత్రిగారే చర్చల సందర్భంలో వారు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఇక్కడ నేను కూడా ఇచ్చాను. ఇది కేవలం ఒక రాజకీయ లబ్ధికొరకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న పని తప్పితే రైతుల కోసం చేస్తున్న పని కాదు. మేము నిండు మనసుతో ఇప్పటికి ఒక రూపాయి మిగులకుండా రూ. 8,336 కోట్ల రూపాయలు రెండు విడుతలు కలిపి కట్టాము. ఇంకో సగం కట్టవలసియుంది. ఎక్కడా కూడా కట్టము, మావల్ల కాదు అని అనలేదు. కట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. సానుభూతిగా ఉన్నాము. ఎంత తొందరగా వీలు పడితే అంత తొందరగా మిగతా డబ్బులు కడతామని సభలోనే హామీ ఇచ్చాము. దానిని దృష్టిలో పెట్టుకుని కేవలం రాజకీయ లబ్ధి పొందాలని ఉద్దేశ్యంతోటి చేస్తున్నటువంటి కార్యక్రమం అధ్యక్షా. దీనివల్ల వారికి రైతుల పట్ల ప్రేమ ఉందని అనుకోవడం లేదు. ఎందుకు అనుకుంటున్నానంటే, రైతుల పట్ల ప్రేమే ఉంటే, వారి ఆత్మహత్యలకు గల కారణాలు తెలుసుకొని నివారించడానికి తగు సూచనలు చేయవచ్చు, ఇంకా కొన్ని మంచి మాటలు మాట్లాడుకోవచ్చు కానీ, కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, లబ్ధి పొందడానికి చేస్తున్నటువంటి కార్యక్రమం తప్పితే మరొకటి కాదు. The Government is very clear. మిగతా 50 శాతం ఎంత త్వరలో అయితే అంత త్వరలో వారి ఖాతాలో జమ చేయడానికి సిద్ధంగా ఉన్నాము అధ్యక్షా.

## III. ప్రశ్నోత్తరాలు (కొనసాగింపు) :

### తెలంగాణ పల్లె ప్రగతి పథకం

ప్రశ్న నెం.884(28) సర్వశ్రీ కర్నె ప్రభాకర్,
సబావత్ రాములు నాయక్,
బోడకుంటి వెంకటేశ్వర్లు,
ఎం.ఎల్.సిలు,

గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 150 వెనుకబడిన మండలాలలోని గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ప్రపంచబ్యాంకు సహాయంతో తెలంగాణ పల్లె ప్రగతి పథకాన్ని ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ పథకం క్రింద చేపట్టే కార్యక్రమాల వివరాలేమిటి; ఎంత మొత్తాన్ని ఖర్చు చేయాలనుకుంటున్నారు ?

గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి (కె.తారక రామారావు).

అ) అవునండీ.

ఆ) ప్రాజెక్టులో మూడు అంశాలు వున్నాయి. అవేవంటే;

i) జీవనోపాధులు : నిరుపేద రైతుల ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా జీవనోపాధి వైవిధ్యీకరణ, ఉత్పత్తి పెంపుదల, మెరుగైన మార్కెట్ ప్రవేశ సౌలభ్యం కల్పించడం.

ii) మానవ వికాసం, ఆరోగ్యం, పౌష్టికాహారం, భద్రత, పారిశుద్ధ్యం ద్వారా మానవ వికాసానికి మద్దతు నివ్వడం.

iii) పేదలకు ఎంపిక చేసిన సేవలు వారికి చేరడానికి, నాణ్యమైన సేవలు అందించడాన్ని మెరుగు పరిచేందుకోసం డిజిటల్ కనెక్టివిటీతో పంచాయతీ స్థాయిలో పల్లె సమగ్ర సేవా కేంద్రం సేవా పాయింట్ల ద్వారా వారికి అర్హతలను అందజేయడమయింది.

iv) ఈ ప్రాజెక్టు వ్యయం 5 సంవత్సరాలకు అంటే 2015 జూన్ నుండి 2020 జూన్ వరకు రూ.642కోట్లుగా వుంది.

శ్రీ కర్నె ప్రభాకర్(నామినేటెడ్) : అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో బాగా చతికిలబడిన తెలంగాణ. ఇవ్వాళ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతమంతా కూడా ఆశగా ఎదురు చూస్తుంది. ఈ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలను ఏ రకంగా అభివృద్ధి చేస్తున్నారనే ఆశతో తెలంగాణ సమాజమంతా ఎదురు చూస్తున్నటువంటి సందర్భంలో, నిజానికి దేశంలోనే సంక్షేమ రంగంలో రూ.35,000 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, మొదటి సంక్షేమ రాష్ట్రంగా పేరు తెచ్చుకున్నటువంటిది మన తెలంగాణ రాష్ట్రం. అభివృద్ధిలో, మౌలిక వసతులను కల్పించడంలో మొదటి రాష్ట్రంగా ముందుండాలనే ఆశతో ఉన్నటువంటి ప్రజానీకానికి, ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అనేక సంక్షేమ, మౌలిక వసతులు కల్పించడానికి దాదాపు 150 మండలాల్లో ప్రపంచ బ్యాంకు ద్వారా తెలంగాణ పల్లె ప్రగతి అనేటువంటి పథకాన్ని ప్రవేశపెట్టింది. అలాగే మౌలిక సదుపాయాలు కూడా సమకూరుస్తామని చెప్పి ప్రభుత్వం ప్రకటించింది. ఏ రకంగా ఈ 150 మండలాలను సెలెక్ట్ చేశారు అనేది ప్రధానమైనటువంటి విషయం. ఈ సంవత్సరంలో ఇంకా కొన్ని మండలాలను చేర్చాలని ఒక డిమాండ్ కూడా ఉన్నది. ఒకవేళ ఆ దిశగా కూడా ఇంకేమైనా ఆలోచన చేస్తున్నారా? మీరు సమయాన్ని తక్కువగా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలు అంటేనే అనేక ప్రశ్నలకు నిలయం. కానీ మీరు పరిమితంగా మాట్లాడమంటున్నారు. నేను ప్రిపేర్ అయింది ఎక్కువ, మీరు చెప్పమనేది తక్కువ. అయినప్పటికి గ్రామీణ ప్రాంతపు మంత్రిగారు ఇప్పటికే మరుగుదొడ్లు, పారిశుద్ధ్య విషయంలో ఉన్నటువంటి సమస్యలను చూసి రాష్ట్రంలోనే మొదటి నియోజకవర్గంగా ఉండేటట్లు తీర్చిదిద్దారు. ఇవ్వాళ మిగతా నియోజకవర్గాలను కూడా ఆ పద్ధతిలో చేసే ఆలోచన ప్రభుత్వం వైపు నుంచి ఉందా? అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు రెండు ముఖ్యమైన విషయాలు గురించి మాట్లాడారు. ఒకటి ఏ ప్రాతిపదికన ఈ మండలాలను ఎంపిక చేయడం జరిగిందని అడిగారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 438 గ్రామీణ మండలాల నుంచి అత్యంత వెనుకబడ్డ మండలాలు. అన్ని రకాల పేరామీటర్స్ తీసుకున్నప్పుడు హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌ని కాని లేదా సొసైటి ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) వారు నిర్ణయించిన ప్రాతిపదికల ఆధారంగా, అక్కడ ఉన్న అత్యంత పేదరికాన్ని, అక్కడ ఉన్న మన హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ కనుక తీసుకున్నట్లయితే, వాటన్నింటీ అనుగుణంగా మరి ఈరోజు పూర్తి స్థాయిలో ఎక్కడైతే లోయెస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండికేటర్స్ ఉన్నాయో, ఎక్కడైతే అత్యధిక ఎస్సీ,ఎస్టీ జనాభా ఉన్నదో ఆయా మండలాలను ముఖ్యంగా వెనుకబడ్డ మండలాలను, ఏజెన్సీ ప్రాంతాలలోని150 మండలాలను తీసుకోవడం జరిగింది. అందులో ఆదిలాబాద్ జిల్లా చూసినట్లయితే 30 మండలాలు, కరీంనగర్ జిల్లాలో 11 మండలాలు, ఖమ్మం జిల్లాలో 17 మండలాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 30 మండలాలు, మెదక్ జిల్లాలో 17 మండలాలు, నల్గొండ జిల్లాలో 13 మండలాలు, నిజామాబాద్ జిల్లాలో 5 మండలాలు,

రంగారెడ్డి జిల్లాలో 9 మండలాలు, వరంగల్ జిల్లాలో 18 మండలాలు. ఈ రకంగా మొత్తం150 మండలాల్లోని 2,879 గ్రామ పంచాయతీలను ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకొస్తున్నాము. దాదాపుగా గ్రామ పంచాయతీలు 2,879 జనావాసాలని తీసుకున్నట్లయితే 10,621 జనావాసాలు. తెలంగాణ వ్యాప్తంగా ఉండే 25,000 జనవాసాల్లో దాదాపు ఒక 40 శాతం ఈ కవరేజ్‌లోకి వస్తూ ఉన్నాయి. మొత్తంగా మన లక్ష్యం ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 38 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడ్డ జనాభా ఏదైతే ఉన్నదో, వారి జీవన ప్రమాణాల్లో చక్కటి ఎదుగుదల చూపెట్టడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకుంటున్నాము.

ఇందులో రాష్ట్రప్రభుత్వం దాదాపు రాబోయే 5 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఖజానా నుండి పెట్టే ఖర్చు రూ.142 కోట్లు. మనకు ప్రపంచబ్యాంకు నుండి వస్తున్న డబ్బులు రూ.450 కోట్లు అప్పు రూపంలో వస్తూ ఉన్నాయి. ఇవి కాకుండా మనం ఆలోచించేది ఏమిటంటే గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళా సంఘాలు ఏవైతే ఉన్నాయో, వారందరినీ కలిపి ఈ రూ.642 కోట్లకు అదనంగా దాదాపు మరొక రూ.2400 కోట్లు వారివైపు నుంచి స్త్రీనిధి బ్యాంకు ద్వారా, ఇతరుల బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పిస్తున్నాము. వాటిని కూడా జీవనోపాధి అవకాశాలకు కలగలిపి మొత్తంగా రూ.3090 కోట్ల రూపాయలను రాబోయే 5 సంవత్సరాల కాలాల్లో వివిధ కార్యక్రమాల మీద చేయడం జరుగుతుంది. నేను ప్రత్యేకంగా, ప్రత్యక్షంగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలానికి వెళ్లడం జరిగింది. అక్కడ ఉండే సోదరీమణులు ఈ ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడ్డ వాళ్లు. వాళ్లందరు కూడా కూరగాయల ఉత్పత్తిదారులు అధ్యక్షా.

హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న రంగారెడ్డి జిల్లాలో, దాదాపుగా ఇంతకుముందు నేను చెప్పినట్లుగా ఒక 9 మండలాలలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. అక్కడ గనుక చూసినట్లయితే సోదరీమణులతో బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ గానీ, కూరగాయల పెంపకం ద్వారా గానీ వారందరినీ సమీకరించి వారిని ఒక ఉత్పత్తిదారుల గ్రూపులుగా తయారు చేసి, మధ్యదళారీ వ్యవస్థను నిర్మూలించి, 50 శాతం వారి ఆదాయాన్ని పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దానితోపాటు వెనుకబడ్డ 150 మండలాలల్లో ఇండివిడ్యువల్ హౌస్‌హోల్డ్ లెట్రీన్స్ ఏవైతే ఉంటాయో, వాటిని కూడా తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నాము. తప్పకుండా గౌరవనీయులు ప్రభాకర్ గారు ఇంతకుముందు చెప్పినట్లుగా, ఇప్పటికే నా నియోజకవర్గం సిరిసిల్లలో కేవలం 20 రోజుల సమయంలోనే 12500 టాయ్‌లెట్లను కట్టాము. అదే పద్ధతిలో ఈ 150 మండలాలలో కూడా మన గౌరవ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగారు వచ్చినపుడు వారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేషమైన ప్రజాధారణ వస్తున్నది. కేంద్రప్రభుత్వం నుంచి కూడా ముందుకు వచ్చి 75 శాతం డబ్బులు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మీరు ఇచ్చినట్లయితే అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రప్రభుత్వం కూడా దానికి వెన్నుదన్నుగా ఉంటుందని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కూడా పూర్తి స్థాయిలో మేము అండగా ఉంటాము, మీరు రాష్ట్రాన్ని బహిరంగ మల మూత్ర విసర్జన లేని రాష్ట్రంగా, 2018–19కల్లా ఓపెన్ డిఫికేషన్ ఫ్రీ స్టేట్‌గా చేసే ప్రయత్నాన్ని అభినందించాలి అధ్యక్షా.

ఆ క్రమంలో గౌరవ శాసన మండలి సభ్యులందరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాము. వారు ఎవరూ, ఏ నియోజక వర్గాన్ని దత్తత తీసుకొని ముందుకొచ్చినా, లేదా ఏ నియోజక వర్గంలోని సమస్యలను మా దగ్గరకు తీసుకొచ్చినా, సంపూర్ణంగా వారికి మద్దతు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం పక్షాన పూర్తి స్థాయిలో నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాము. ఇతర మండలాలు ఏమైనా ఈ కార్యక్రమంలో ఇంకా చేరుస్తారా? అని అడిగారు. దానికి సంబంధించి ఇప్పటికే వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టుతో రాష్ట్రప్రభుత్వం కలిసి చేస్తున్న ప్రాజెక్టు. చాలా కీలకమైన, ప్రాతిపదికల ఆధారంగా ఒక సంవత్సరం ఎక్సర్‌సైజ్ తర్వాత అత్యంత వెనుకబడ్డ 150 మండలాలను, అంటే దాదాపు తెలంగాణలో 40 శాతం జనాభాను కవర్ చేస్తూ 438 మండలాలలో 150 మండలాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో క్రొత్తగా మండలాలను చేర్చడం సాధ్యం కాదని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## గ్రేటరు హైదరాబాదులో వాహన కాలుష్యం

ప్రశ్న నెం. 828(29) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు మహానగర పరిధిలో వాహనాల నుండి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఆ) టిఎస్ఆర్‌టిసి బస్సులను సిఎన్‌జితో నడిపే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) అయితే, దీనిని ఎప్పటిలోగా అమలు పరుస్తారు?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎ. మహేందర్ రెడ్డి) :

అ) జిహెచ్ఎంసి పరిధిలో వాహనాల నుండి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం క్రింది చర్యలను తీసుకుంది.

1. 15 సంవత్సరాల కాలానికి మించిన రవాణా వాహనాలను దశలవారీగా తొలగించడం.

15 సంవత్సరాల కాలానికి మించిన అన్నిరకాల సరుకుల వాహనాలు, విద్యాసంస్థల బస్సులు, కాంట్రాక్ట్ క్యారేజీలు, ప్రయివేటు సర్వీసు వాహనాలను హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో తిరగడాన్ని నిషేధించడమైంది.

2. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం.

మోటారు వాహనాలకు ప్రత్యామ్నాయ, పర్యావరణ హిత ఇంధనాలుగా ఎల్పిజి/సిఎన్‌జి వినియోగాన్ని ప్రోత్సహించడం.

మొత్తం 1,27,960 వాహనాలను ఎల్‌పిజికు మార్చడమయింది. 20119 వాహనాలను సిఎన్‌జిలోకి మార్చడమయింది.

3. మూడు చక్రాల కాంట్రాక్ట్ క్యారేజీల నియంత్రణ (ఆటో రిక్షాలు) –

ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో ఆటోరిక్షాల పర్మిట్ల సంఖ్యపై నియంత్రణను విధించింది. వాహనాల కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎల్పిజి/సిఎన్‌జి ఇంధనంతో నడవడానికి మాత్రమే కొత్త ఆటో రిక్షా పర్మిట్లను మంజూరు చేయడమయింది.

4. వినియోగించే రవాణా వాహనాల తనిఖీ, నిర్వహణ :

మెరుగైన రహదారి భద్రత, వాహనాల కాలుష్య నియంత్రణ కోసం తగ్గించిన మానవ విచక్షణ జోక్యంతో వినియోగ వాహనాల శాస్త్రీయ తనిఖీ, పాటవ ధృవీకరణను నిర్వహించడానికి హైదరాబాదు సమీపంలో ఒకనమూనా వాహన తనిఖీ, ధృవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమవుతున్నది.

5. రిజిస్ట్రేషన్ కోసం బిఎస్–III, బిఎస్–IV,ప్రమాణాల అమలు:

ఎ) సికింద్రాబాదుతో పాటు హైదరాబాదులో అంటే జిహెచ్ఎంసి పరిధిలో 2, 3 చక్రాల వాహనాల రిజిస్ట్రేషన్ కోసం 1–4–2010 తేదీన లేదా ఆ తరువాత తయారుచేసిన బిఎస్–3 ఉద్గారాల ప్రమాణాలను తప్పనిసరి చేయడమయింది.

బి) సికింద్రాబాదుతో పాటు హైదరాబాదులో అంటే జిహెచ్ఎంసి పరిధిలో 1–4–2010 తేదీన లేదా ఆ తరువాత తయారుచేసిన 4 చక్రాల వాహనాల కోసం బిఎస్ –4 ఉద్గారాల ప్రమాణాలను తప్పనిసరి చేయడమయినది.

సి) రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతానికి, 1–10–2010 ఆ తరువాత తయారు చేసిన 2 లేదా 3 చక్రాల వాహనాల కోసం బిఎస్ –3 ఉద్గారాల ప్రమాణాలు వర్తింపు అవుతాయి.

డి) రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతానికి 1–10–2010 తేదీన లేదా ఆ తరువాత తయారైన 4 చక్రాల వాహనాల కోసం బిఎస్–3 ఉద్గార ప్రమాణాలు వర్తింపు అవుతాయి.

6. జిహెచ్ఎంసి ప్రాంతంలో రిజిస్టరైన కాలుష్య తనిఖీ వాహనాల పర్యవేక్షణ :

i) వాహన కాలుష్య స్థాయిల మెరుగైన తనిఖీ, పియుసిల జారీ కోసం జిహెచ్ఎంసి ప్రాంతంలోని లైసెన్స్ ఇచ్చిన అన్ని 234 కాలుష్య తనిఖీ కేంద్రాలను కంప్యూటరీకరించడమయింది.

ii) వాహనానికి సంబంధించిన ఏదేని వ్యవహారానికి కార్యాలయాలలో పియుసి ధృవపత్రాల కోసం పట్టుబట్టడం జరుగుతున్నది.

7. కాలం మీరిన వాహనాలు తిరగడాన్ని నియంత్రించడానికి గ్రీన్ టాక్సను విధించడం.

కాలం మీరిన వాహనాలు తిరగడాన్ని నియంత్రించడానికి, కాలం మీరిన వినియోగం వాహనాల ద్వారా ఏర్పడే కాలుష్యాన్ని నియంత్రించడానికి 23–11–2006 తేదీ గల రవాణా ఆర్ – బి (టిఆర్.I) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.238 ద్వారా ప్రభుత్వం గ్రీన్ టాక్సను ప్రవేశపెట్టింది.

వాహనాన్ని ఎల్పిజి, సిఎన్‌జి, బ్యాటరీ లేదా సౌర విద్యుత్‌తో నడిపినట్లయితే గ్రీన్ టాక్సను విధించడం జరుగదు.

8. బ్యాటరీ/సిఎన్‌జి/సౌర ఇంధన వాహనాలకు 5 సంవత్సరాలపాటు పన్ను, మినహాయింపు :

ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి బ్యాటరీ/కంప్రెస్‌డ్ నేచురల్ గ్యాస్/సౌర ఇంధనంతో నడిపించే మోటారు వాహనాలకు సంబంధించి, అట్టి వాహనాల రిజిస్ట్రేషన్ తేదీ నుండి (5) సంవత్సరాల కాలపరిమితి పాటు పన్ను చెల్లింపు నుండి మినహాయింపును ఇస్తూ 17–4–1993 తేదీ గల రవాణా, ఆర్ – బి (రవాణా. ఐఐ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.82 ద్వారా ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది.

జంటనగరాలు, రాష్ట్రంలో వాతావరణ కాలుష్య స్థాయిలను సముచిత స్థాయిలో నిర్వహించేలా చూడడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నది.

జిహెచ్ఎంసి పరిధిలో టిఎస్ఆర్టిసి వాహనాల నుండి కాలుష్యాన్ని నియంత్రించడం కోసం క్రింది చర్యలను టిఎస్ఆర్టిసి తీసుకుంటున్నదని తెలియజేయడమయింది.

1. ఆర్టిసి 15 సంవత్సరాల కాలం పూర్తి చేసిన బస్సులన్నింటి స్థానే బిఎస్-4 ప్రమాణాలు గల కొత్త బస్సులను ఉంచుతున్నది.

2. నల్లని పొగ ఉద్గారాల స్థాయి తనిఖీ యంత్రాన్ని వినియోగిస్తూ ఇంజన్ నుండి వెలువడే వాయువులను పరీక్షించడం ద్వారా వాటి వాహనాల ఉద్గార స్థాయిలను ఆర్టిసి కట్టుదిట్టం చేస్తున్నది.

3. వాహనాల నుండి కాలుష్యాల ఉద్గారాలను తగ్గించడానికి ఫ్యూయల్ ఇంజక్షన్స్ పంపులను సకాలంలో మార్చడం, ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, ఇంజన్ ఎగ్జాస్ట్ల ద్వారా వాతావరణంలోకి కాలుష్యాలను బయటకు పంపడాన్ని తగ్గించడానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం వంటి అవసరమైన అన్ని నివారక విధానాలను ఆర్టిసి కట్టుదిట్టం చేస్తున్నది.

4. నిర్వహణకు అత్యధిక వ్యయం అవుతున్నప్పటికీ, వాహనాల కాలుష్యాన్ని తగ్గించడానికి హైదరాబాదు మహానగరంలో 134 సిఎన్జి బస్సులను నడపడం జరుగుతున్నది.

5. వాహనాల కాలుష్యాన్ని తగ్గించడానికి హైదరాబాదు మహానగరంలోని18 డిపోలలో 2015 ఆగస్టు నెల నుండి 2245 బస్సులకు బయో-డీజిల్ వినియోగాన్ని ఇటీవలే ప్రవేశ పెట్టడమయింది. ఇతర డిపోలకు బయో డీజిల్ వినియోగాన్ని విస్తరింపచేయడానికి ప్రణాళికలు వున్నాయి.

బి) అవునండీ.

సి) నిర్వహణకు అత్యధిక వ్యయం అవుతున్నప్పటికీ వాహనాల కాలుష్యాన్ని తగ్గించడానికి హైదరాబాదు మహానగరంలో 134 సిఎన్జి బస్సులను నడపడం జరుగుతున్నది. మరో 230 సిఎన్జి బస్సులను అతి త్వరలోనే నడపాలని యోచించడమయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మన గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఈ వాహనాల కాలుష్యం వల్ల 40 శాతం అనారోగ్యానికి గురవుతున్నారు. కాబట్టి దానికి ప్రత్యామ్నాయంగా సి.ఎన్.జి, టి.ఎస్.ఆర్.టి.సి. ద్వారా అటువంటి వాహనాలను నడిపినట్లయితే కొద్దిగా అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారు. ఎప్పటి వరకు దీనిని పూర్తి చేస్తారు? అని అడగడం జరిగింది. దీనికి మంత్రిగారు "తగిన చర్యలు తీసుకొని, ఎప్పటికప్పుడు వాయిదాల ప్రకారంగా నిర్వహిస్తాము" అంటున్నారు. అదే ఆ వాయిదాల పద్ధతి ప్రకారంగా ఏ సంవత్సరంలోగా మొత్తం వాహనాలు సిఎన్జి ద్వారా నిర్వహింపబడతాయని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుడు అడిగిన దానికి, ఏదైతే గ్రేటర్ హైదరాబాదులో ఉన్నటువంటి 15 సంవత్సరాలు దాటిన బస్సులన్నింటినీ కూడా గుర్తించాము. సిఎన్జి ఆధారంగా వాహనాలు నడుపుతున్నాము కాబట్టి, సభ్యులు అడిగిన దానికి 2,3 మాసాలలో చాలా పకడ్బందీగా దాని మీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

**జి.హెచ్.ఎం.సి.లో పారిశుద్ధ్య కార్మికుల సేవల క్రమబద్ధీకరణ**

ప్రశ్న నెం. 759(30) సర్వశ్రీ ఎం.రంగారెడ్డి,
ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,
పొంగులేటి సుధాకర్ రెడ్డి,
ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్లో పారిశుద్ధ్య కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, లబ్ధి పొందబోయే పారిశుద్ధ్య కార్మికుల వివరాలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (తుమ్మల నాగేశ్వర్ రావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR. CHAIRMAN: Now, the House is adjourned for Tea Break for fifteen minutes.

(The House then adjourned at 11.20 a.m. for tea-break)

12.00 మ.

(THE HOUSE RE-ASSEMBLED AFTER TEA-BREAK AT 12.15 PM)

(Hon'ble Chairman in the Chair)

**IV. లఘు చర్చ ః**

## విద్యుత్ సరఫరా గురించి

మిస్టర్ చైర్మన్: బి.ఎ.సి. సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారంగా, ఈ రోజు విద్యుత్ సరఫరా పైన చర్చను కొనసాగించవలసిందిగా శ్రీ జనార్ధన్‌గారిని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, పవర్ సమస్యపై నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ప్రప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మనం సమైక్య రాష్ట్ర పాలనలో ఉన్నప్పుడు చాలామంది ఆ ప్రాంత నాయకులు ఒక తేలిక భావంతో మీకు కొత్త రాష్ట్రం ఏర్పడితే కరెంటు ఉండదు. చీకటిలో గడపవలసిన పరిస్థితి ఉంటుందని రకరకాల వ్యాఖ్యానాలు చేస్తుండేవారు. అందుకు విరుద్ధంగా ఈ రోజు జరగడం చాలా సంతోషకరంగా ఉంది. గతంలో వేసవి వచ్చిందంటే ఆరు, ఏడు గంటలు కరెంటు కోతలు ఉండేవి. కాని ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా, కరెంటు కోతలు లేకుండా ప్రజలు వేసవి కాలాన్ని హాయిగా గడిపేసారు. అది మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారి ఘనతగా నేను భావిస్తున్నాను. వారు రచించిన ప్రణాళిక వల్లనే ఇది సాధ్యమయింది. అందుకు వారిని, ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు రాబోయే మూడేళ్ల కాలంలో మిగులు విద్యుత్తును సాధించే కృషిలో నిమగ్నమై ఉన్నారు. ఇది వారి ముందు చూపును తెలియచేస్తోంది. ఆ దిశగా వారు చత్తీస్ఘడ్ రాష్ట్రంతో ఒక విద్యుత్తు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అదే విధంగా నల్గొండ జిల్లాలో ఒక పవర్ ప్లాంట్‌కి శంకుస్థాపన చేయడం కూడా జరిగింది. తెలంగాణలో ఉన్న వ్యవసాయ ఆధారిత రైతులకు మంచి రోజులు రాబోతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందువల్లనంటే వారంతా బోరు బావులమీద ఆధారపడి ఉన్నారు. బోరు బావులు నడవాలంటే విద్యుత్తు కావాలి. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి అవసరమైనంత విద్యుత్తును నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్షాలు మనం కురిపించలేకపోవచ్చుగాని, విద్యుత్తును రైతులు కోరిన మేరకు సింగిల్ స్పెల్‌లో సరఫరా చేయడానికి ముఖ్యమంత్రిగారు కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు వినియోగాన్ని కూడా మనం అభివృద్ధి చేసి, ప్రోత్సహించవలసిన అవసరం కూడా ఉంది.

**12.20 మ.** ఈనాడు దేశంలో గుజరాత్ మరియు తెలంగాణ ఈ రెండు మాత్రమే మిగులు రాష్ట్రాలుగా ఉన్నాయి. అలాగే విద్యుత్ విషయంలో కూడా మనం దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా సౌర విద్యుత్‌ని ఉత్పత్తిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. మేము గతంలో సోలార్ ఎనర్జీ విషయానికి సంబంధించి ఢిల్లీలో పర్యటించాం. వేస్టేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంటుని మేము చూశాం. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించే విధంగా, వేస్టేజ్‌ని ఉపయోగించుకునే కార్యక్రమాన్ని రూపొందించారు. అదేమాదిరిగా మన హైదరాబాదుకి నలువైపులా వేస్టేజ్‌ని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను నెలకొల్పాలి. దుర్గంధం రాకుండా చెత్తకి సంబంధించి వెట్ అండ్ డ్రై కి విడివిడిగా బకెట్లు పంపిణీ చేస్తూ, హైదరాబాదు శుభ్రంగా ఉండేలా, ఆ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కార్యక్రమాలు చేపడుతున్నందుకు నిజంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక మంచి ఉద్దేశ్యంతో, విద్యుత్ విషయంలో కూడా తెలంగాణ ఒక మిగులు రాష్ట్రంగా అవతరించాలని చేస్తున్న ప్రభుత్వ కృషి అభినందనీయం. ఇతర సోర్సెస్ ఏవైతే వున్నాయో, జల విద్యుత్ గానీ, యన్‌టిపిసి ద్వారా గానీ, వాటి ద్వారా అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలి. తక్కువ ఖర్చుతో విద్యుత్‌ని ఉత్పత్తి చేయవచ్చు కాబట్టి సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే కార్యక్రమం చేపడితే తప్పకుండా తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో విద్యుత్‌పరంగా కూడా మిగులు రాష్ట్రంగా ఏర్పడుతుంది. రైతులకు సబ్సిడీతో సోలార్ పంపుసెట్లను పంపిణీ చేసే కార్యక్రమం రూపొందించాలని కోరుతూ, ఎన్నడూ లేని విధంగా మండు వేసవిలో ఒక్క అరగంట కూడా విద్యుత్ కోత విధించకుండా, నిరంతరాయంగా విద్యుత్‌ని సరఫరా చేసినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.రాజేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్ర ప్రజల క్షేమం కోరి ఈరోజు విద్యుత్ విషయంపై ఈ సభలో చర్చ చేసుకునే అవకాశం కల్పించిన మీకు మరియు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విద్యుత్ విషయంలో గతంలో ఏమి జరిగిందో ఒకసారి కళ్లు మూసుకొని ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాలుగా కరెంటు లేకుండా ఇబ్బందుల పాలవుతూ, చదువుకుందామంటే పిల్లలకు రాత్రిళ్లు లైట్లు లేక పరీక్షల సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారు. పరీక్షలు సాధారణంగా మండు వేసవిలో ఉంటాయి, అప్పుడు కరెంటు లేని పరిస్థితి. కరెంటు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు నానా ఇబ్బందులు పడ్డారు, రోడ్లమీదకి వచ్చి సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం జరిగింది. ఇటు పరిశ్రమలు, అటు వ్యవసాయం, మరొకవైపు విద్యార్థిలోకం, ఎటుచూసినా ఉపయోగం లేకుండా పోయింది. చిన్న చిన్న లేత్

మిషన్లు, డ్రిల్లింగ్ మిషన్లు కరెంటు లేక అగిపోవడం, ఎక్కడ చూసినా అంధేరా అంధేరా పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రానికి కరెంటు లేక దుమ్ము లేస్తుంది, చీకటి అవుతుందన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక్క ఇండస్ట్రీ కూడా రాదు, ఈ ప్రాంతమంతా ఎడారి అవుతుందన్నారు. కానీ మన ముఖ్యమంత్రిగారు ఆ మాటలను సవాలుగా స్వీకరించారు. ఒక కుటుంబంలో అన్నదమ్ములు విడిపోయినప్పుడు కొన్ని సమస్యలుంటాయి. ఇళ్లు నడపాలంటే కొంత ఇబ్బంది అవుతుంది. విడిపోయి ఇబ్బందులు పడుతున్న సమయంలో మన ప్రభుత్వం ఏర్పడింది. ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి ఏది అవసరమో తెలుసుకుని, కొద్ది సమయంలోనే మంచి నిర్ణయాలు తీసుకుని అందరినీ ప్రోత్సహించి, అధికారులను ప్రోత్సహించి నిరంతర అవగాహనతో కార్యక్రమాలు చేసుకుని, విద్యుత్ సమస్యని అధిగమించి క్వాలిటీ కరెంటుని ఇచ్చే పరిస్థితి తీసుకొచ్చారు.

రైతుల విషయంలో ప్రత్యేకంగా ఆలోచించవలసిన పరిస్థితి ఉండేది. రైతులు వేసుకున్న పంటలను కాపాడి, పండిన పంటకి గిట్టుబాటు ధర వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది. కంటోన్మెంట్ ఎలక్షన్స్ జరిగినపుడు, జీడిమెట్లలోని కొంత మంది పారిశ్రామికవేత్తలు మాదగ్గరకు వచ్చి, తెలంగాణాలో కరెంటు లేదు, ఈ రాష్ట్రాన్ని వదలేసి పోతామన్నారు. అటువంటి పరిస్థితుల్లో వాళ్లు అనుకున్న దానికన్నా మెరుగైన కరెంటుని ఇవ్వడంతో, వాళ్లే వచ్చి ఈ రాష్ట్రాన్ని వదలిపెట్టమని చెప్పడం చాలా సంతోషకరమైన విషయమని మనవి చేస్తున్నాను. కరెంటు విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి విద్యుత్ రావాలి, హైడల్ పవర్‌ని జనరేట్ చేద్దామంటే ఆంధ్రా పాలకులు అడ్డుపడుతున్నారు. నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం ప్రాజెక్టు నుంచి మనకి రావలసిన కరెంటు రాకుండా చంద్రబాబు నాయుడు అడ్డుపడుతూ నష్టం కలిగిస్తున్నాడు. సెంట్రల్ గవర్నమెంటుకి లెటర్ రాసినప్పటికీ అక్కడి నుంచి రావలసిన కరెంటు రాలేదు. మన ప్రాంతం నుంచి రెండు నదులు ప్రవహిస్తున్నా, వాళ్లకి ఇవ్వవలసిన నీటి వాటా విషయంలో మనం ఎప్పుడూ అభ్యంతరం పెట్టలేదు. కానీ మనకి రావలసిన వాటాలో... ఉద్యోగుల విషయంలో గానీ, ఎడ్యుకేషన్‌లో గానీ, కరెంటు విషయంలో గానీ వాళ్లు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. అయినను ముఖ్యమంత్రిగారు విద్యుత్ విషయంలో ధైర్యంగా ముందుకెళ్లారు, ఇప్పటి వరకు మూడు పంటలను కాపాడారు.

వర్షాలు పడలేదు, పడి ఉంటే ఈ రాష్ట్రం భారతదేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో ముందుకు పోయే పరిస్థితి ఉండేది. కానీ భగవంతుడు కనికరం చూపించలేదు, వర్షాలు రాలేదు. ముఖ్యమంత్రిగారు విద్యుత్‌కి అధిక ప్రాధాన్యతనిచ్చి, వ్యవసాయానికి గానీ, పరిశ్రమలకు గానీ అవసరమైన విద్యుత్‌ని ఇచ్చారు. రాబోవు రోజుల్లో కరెంటు విషయంలో రాష్ట్రాన్ని సర్‌ప్లస్ స్టేట్‌గా చేస్తామని చెప్పారు. పవర్ మినిస్టర్ గారికి నా విన్నపం ఏమంటే – సోలార్ ఎనర్జీ ఉత్పత్తిని బాగా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి గతంలో కొన్ని టెండర్లు పిలిచినట్లు తెలిసింది. ఈవిషయంలో తగిన చర్యలు తీసుకుంటే ఇబ్బందులు ఉండవు. సోలార్ ఎనర్జీ జనరేషన్‌కి సంబంధించిన పెట్టుబడిలో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నారు. సోలార్ ఎనర్జీకి సంబంధించి ఒక యూనిట్ పెట్టాలంటే రూ.5కోట్లు అవుతుంది. రూ.5కోట్ల వరకు బ్యాంకు గ్యారంటీ లేకుండా 50శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నారు కాబట్టి ఆ సోలార్ పవర్‌ని గవర్నమెంటుకి సప్లై చేసి బ్యాంకుకి లోను కడతారు. సోలార్ ఎనర్జీ జనరేషన్ విషయంలో యస్సీ, యస్టీ, బిసి లకు ప్రత్యేక కోటా ఉండేలా అవకాశం కల్పించమని డెప్యూటీ సియం గారిని కోరుతున్నాను. ఆయన దళితపక్షపాతి, దళిత నాయకుడు, గతంలో మంచి అనుభవం గడించారు కాబట్టి ఈ కేటాయింపుల్లో యస్సీ, యస్టీ, బిసి లకు ప్రత్యేక కోటా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీళ్లంతా గతంలో ఇండస్ట్రీలు పెట్టుకుని, నష్టపోయి ఇన్‌స్టాల్‌మెంట్లు కూడా కట్టలేకపోతున్నారు, ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి సోలార్ ఎనర్జీ జనరేషన్‌లో యస్సీ, యస్టీ, బిసి లకు ఒకటి గానీ, రెండు గాని, మూడు గానీ జిల్లాలలో వెసులుబాటు కల్పించమని కోరుతున్నాను.

చెత్త నుంచి విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి కేంద్రాలు ఇప్పటికే పని చేస్తున్నాయి కాబట్టి మన దగ్గర కూడా వీటిని ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఏదైతే నేచురల్‌గా వస్తుందో దానికి ప్రయారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. రైతులకు 9గంటల కరెంటు ఇస్తామని చెప్పారు. ఇంకా ఎక్కువ గంటలు కేటాయించే అవకాశాలున్నాయి. ఈరోజు రాష్ట్రంలో ఐదెకరాలు, నాలుగెకరాలు, మూడెకరాలు మాత్రమే ఉంది, రైతులకు ఎక్కువ భూమి లేదు కాబట్టి సరిపడ కరెంటునిస్తే రాబోవు రోజుల్లో వ్యవసాయం గానీ, పరిశ్రమలు గానీ అభివృద్ధి చెందే అవకాశం ఉంది. మన ముఖ్యమంత్రిగారికి ఒక కల వుంది. ఈరాష్ట్రంలో మంచి నేల ఉంది, తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా చేసి, ప్రపంచ దేశాలకు ఇక్కడి నుంచి విత్తనాలను ఎగుమతి చేయాలనే ఆలోచనలో ఉన్నారు కాబట్టి నాణ్యమైన, సరిపడ విద్యుత్ ఇస్తే పరిశ్రమలు బాగా వస్తాయి, యువకులకు ఉపాధి వస్తుంది, గవర్నమెంటుకు కూడా రెవెన్యూ జనరేషన్ పెరుగుతుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని

పవర్‌కి టాప్ ప్రయారిటీ ఇవ్వాలి. మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్, వ్యవసాయానికి ఇచ్చినట్లుగా విద్యుత్‌కి కూడా ప్రయారిటీ ఇచ్చి రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రం సర్‌ప్లస్ స్టేట్‌గా, నంబర్ వన్ స్టేట్‌గా ఏర్పడేలా చర్యలు చేపట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి: అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్, 02 నాటి పరిస్థితి చూస్తే కరెంటు విషయంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేది. నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు విద్యుత్ కోత ఉండేది. అదే పరిశ్రమలకు ఒకరోజు హాలిడే ఇచ్చే పరిస్థితి ఉండేది. రైతులకు ఎప్పుడు ఇస్తారో, ఎపుడు ఇవ్వరో తెలియదు, ప్రామిస్ చేసినట్లుగా ఆరేడు గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో అనేక దాడులు ఆనాడు జరిగాయి. సబ్‌స్టేషన్ల మీద, లేకపోతే ఆఫీసుల మీద దాడులు జరిగిన పరిస్థితి ఉండేది. కరెంటు లేని పరిస్థితి గురించి ఎ.పి. రీ-ఆర్గనైజేషన్ యాక్టులో కూడా చెప్పారు.

తెలంగాణాలో వ్యవసాయం 54శాతం వరకు బోరు బావుల మీద ఆధారపడి ఉంది కాబట్టి తెలంగాణానికి 54శాతం విద్యుత్ కేటాయించాలని యాక్టులో కూడా చెప్పారు. కానీ పొరుగున ఉన్న ప్రభుత్వం మనకు ఇవ్వవలసిన 54శాతాన్ని ఆనర్ చేయకుండా మన దగ్గర వున్న మూడింటికీ కూడా గండికొట్టింది. అందులో మొదటిది – మన దగ్గర ఉన్న 380మెగావాట్ల సీలేరు కాంప్లెక్సుని దొంగతనంగా మనకి చెప్పకుండా గుంజుకోవడం జరిగింది. దాని నుంచి మనకి ఒక మెగావాట్ కూడా ఇవ్వలేదు. రెండు – మనం పెట్టుబడి పెట్టిన కృష్ణపట్నం ప్రాజెక్టు నుంచి 54శాతం మనకి రావలసిన విద్యుత్‌ని కూడా మనకి ఇవ్వలేదు. మూడు – అనంతపురం నుంచి విండ్ ఎనర్జీ రావలసివుంటే అదీ ఇవ్వలేదు. మనకి న్యాయంగా, చట్టబద్ధంగా, రీ-ఆర్గనైజేషన్ యాక్టులో చెప్పిన ప్రకారం కూడా ప్రక్కన ప్రభుత్వం మనకివ్వలేదు. ఇన్ని ఇబ్బందులున్నప్పటికీ కూడా ఆరు నెలల్లో ప్రతిపక్ష నాయకులు దాని గురించి మాట్లాడకపోయినా, మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అధికారులుగా టెక్నోక్రాట్స్‌ని నియమిస్తూ ఒక ఐదు చర్యలు తీసుకున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని జెన్కో తదితరవాటి పియల్‌యఫ్‌ని 74 శాతం నుంచి 80శాతానికి పెంచడం ద్వారా, ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ నష్టాలను 16.8శాతం నుంచి 15.98శాతానికి తగ్గించడం జరిగింది. ఏ టైములో ఏవిధంగా ఇవ్వాలో తెలుసుకుని పవర్‌ని ఖచ్చితంగా స్టాగరింగ్ చేయడం వల్ల, చేసుకున్న షార్ట్ టెర్మ్ పవర్ అగ్రిమెంట్ల ద్వారా, ఎక్స్చేంజ్‌లో రీజనబుల్ రేటుతో, ఎలా వుంటే అలా, ఈ ఐదు చర్యల ద్వారా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి తేడా చూసినట్లయితే, ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే డొమెస్టిక్‌కి 24గంటలూ ఇవ్వగలిగాం. రెండు – ఇప్పటి వరకూ ఒక ఇండస్ట్రీ కూడా మూత పడకుండా వాళ్లంతా ప్రభుత్వాన్ని అభినందించడం జరుగుతోంది. మూడు – రైతులకు చెప్పిన ఏడు గంటల క్వాలిటీ కరెంటుని ఖచ్చితంగా ఈరోజు ఇవ్వగలిగాం. వారసత్వంగా మనకి వచ్చిన డెఫిసిట్‌ని అధిగమించడంలో మన ప్రభుత్వం, అధికారులు చేపట్టిన చర్యలను ఖచ్చితంగా నేను అభినందిస్తున్నాను.

వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో మనకు కావలసినవి చాలా వున్నాయి. అందుకే మూడు రకాలుగా – హైడల్‌లో గానీ, సోలార్‌లో గానీ, థర్మల్‌లో గానీ ఏమి చేయాలో అద్భుతమైన ప్రణాళికను కెసిఆర్‌గారు రచించడం జరిగింది. ఆ ప్రణాళిక ప్రకారం ఇప్పటికే 5880మెగావాట్ల ఉత్పత్తికి సంబంధించి మూడు ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయి. మణుగూరులో ఉన్న 1080 మెగావాట్ల ప్రాజెక్టు నుండి డిసెంబర్, 2016కి ఖచ్చితంగా మనకి పవర్ వచ్చే అవకాశం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టునుండి డిసెంబర్, 2017కి పవర్ వస్తుంది. భారతదేశంలోనే అతి పెద్ద థర్మల్ పవర్ స్టేషన్‌కి మనం ఈరోజు పర్మిషన్ తీసుకోవడం జరిగింది. అది – నల్గొండ జిల్లా, దామరచర్లలో నాలుగువేల మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్టుకి క్లియరెన్స్ వచ్చింది. భారతదేశంలో ఇప్పటి వరకు ఇంత పెద్ద పవర్ ప్రాజెక్టు ఎక్కడా లేదు. భూమి కేటాయింపులు గానీ, నిధులకు సంబంధించి గానీ ఆల్‌రెడీ మనకి పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ ద్వారా లోను రావడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు నుండి రావలసిన క్లియరెన్స్ అన్నీ వచ్చాయి. కోల్ లింకేజీకి సంబంధించిన పర్మిషన్ విషయం కూడా వచ్చే దశలో ఉంది. 5880 మెగావాట్ల కొత్త ప్రాజెక్టులకు ప్రణాళిక రచించారు. ఇది కూడా చాలా అభినందనీయం.

ప్రస్తుతం ఉన్న యన్‌టిపిసి సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ గాకుండా 2X800MW కొత్త ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుండి క్లియరెన్స్ వచ్చింది. ఈరోజు టెండర్స్ వేస్తున్నారు. భూపాల్‌పల్లిలో రెండో టిపిపి అక్టోబర్, నవంబర్ మాసాల్లో రాబోతోంది. సింగరేణి కాలరీస్ జైపూర్‌లో నిర్మిస్తున్న 1200మెగావాట్ల ప్రాజెక్టు ఆరు నెలల్లో వస్తోంది. ముఖ్యమంత్రిగారు ఛత్తీస్‌ఘఢ్‌కి వెళ్లి వెయ్యి మెగావాట్లకు సంబంధించి వాళ్లతో పవర్ పర్చేజ్ అగ్రిమెంటు ఎంటర్ కావడం, పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా వార్ధా – మహేశ్వరం లైన్ మొదలు పెట్టడం జరిగింది, దాని ద్వారా పవర్ వస్తోంది. ఈవిధంగా సెంట్రల్ పవర్ జనరేషన్ స్టేషన్స్ ద్వారా 700మెగావాట్లు,

మెజర్స్ థర్మల్ పవర్ టెక్ ద్వారా మరో 840మెగావాట్లు వస్తుంది. థర్మల్ విద్యుత్‌లో ఉన్న వాటిని కంప్లీట్ చేసుకోవడం, కొత్త వాటి కోసం పనులు మొదలుపెట్టడం జరిగింది.

ప్రభుత్వం ఏర్పడినపుడు సోలార్ ఎనర్జీలో ఒక మెగావాటు కూడా లేదు. కానీ ఈరోజు 215మెగావాట్లు సోలార్‌లో ఉత్పత్తి జరుగుతోంది. మరొక మూడు వేల మెగావాట్లకోసం అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. మరొక రెండువేల మెగావాట్లు రెండు, మూడు సంవత్సరాలలో వస్తుంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా గ్రీన్ పవర్ కొంత శాతం ఉండాలని చెబుతున్నారు. దాని ప్రకారం వచ్చే మూడు సంవత్సరాలలో ఐదువేల మెగావాట్లకు పైగా సోలార్ పవర్ వస్తుందని సంతోషంగా తెలియజేస్తున్నాను.

హైడల్‌కి సంబంధించి మనకి రావలసిన సీలేరు ప్రాజెక్టుని వాళ్లు గుంజేసుకున్నారు. ఉన్న రెండింటిలో – 120మెగావాట్ల పులిచింతల ప్రాజెక్టు ఈ సంవత్సరం మొదలవుతుంది. 200మెగావాట్ల లోయర్ జూరాలను వాళ్లు ఎప్పుడూ పట్టించుకోలేదు. గొప్పగా చెప్పుకునే నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయి. హైడల్ ఉన్నా దాని మీద నమ్మకం లేదు. ఒకవైపు థర్మల్‌మీద ఎక్కువగా ఆధారపడాలి, సోలార్‌కి కొంత ప్రయత్నం చేస్తున్నాం. కాలం మంచిగైతే హైడల్ ద్వారా మూడువేల నుంచి నాలుగువేల మెగావాట్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల వల్ల 24272మెగావాట్లు 2018-19 వరకు వస్తుంది. దానికి మనం ఈరోజు రూ.91500కోట్లు ఖర్చు పెడుతున్నాం. పవర్ జనరేషన్ స్టేషన్స్ ఏర్పాటు చేసుకోవడం ఒకటి, అదే విధంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ని బలోపేతం చేసుకోవాలి. డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థని బాగు చేసుకోవాలి. ఈ ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ని బాగు చేసుకోవడానికి కావలసిన 400కెవి సబ్‌స్టేషన్స్ – 18, 220కెవి సబ్‌స్టేషన్స్ – 34, 132కెవి సబ్‌స్టేషన్స్ –90 ఏర్పాటు చేసుకోవాలి. ఇంతకు ముందు ఒక సబ్‌స్టేషన్ కావాలంటే ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు ఆ ఎమ్మెల్యే మంత్రి చుట్టూ తిరిగినా వచ్చిన సందర్భం లేదు. కానీ ఒక్క నల్గొండ జిల్లాలోనే గాకుండా అన్ని జిల్లాలలో ఎక్కడ అవసరముంటే అక్కడ, ఒక్కొక్క నియోజకవర్గంలో మూడు, నాలుగు సబ్‌స్టేషన్స్‌ని ఈ ప్రభుత్వం ఇచ్చింది.

**12.20 మ.** వారం రోజుల క్రితం చూసుకున్నట్లయితే, దరిదాపుగా 30 సబ్‌స్టేషన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందంటే, వాటిమీద ప్రభుత్వం ఎంత సానుకూలత చూపిస్తుందో మనం అర్థం చేసుకోవచ్చు. వచ్చే మూడు, నాలుగు సంవత్సరాల్లోనే కాకుండా 10 సంవత్సరాల తరువాత ఈ ప్రభుత్వం ముందున్న లెక్కలన్నీ చూసుకొని అంటే వ్యవసాయానికి ఎంత విద్యుత్ కావాలి, ఇతరత్రా వాటికి ఎంత విద్యుత్ అవసరం ఉంటుందనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతుంది. గత ప్రభుత్వంలో విద్యుత్‌కి బాగా డిమాండు ఉన్నప్పటికీ కనెక్షన్స్ ఇవ్వలేకపోయారు. గతంలోని ప్రభుత్వాలు 62వేల కనెక్షన్స్ ఇవ్వగా, ఈ ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపుగా 74,069 కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. వచ్చే సంవత్సరానికి గాను 99వేల కనెక్షన్స్ ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్స్ లైన్స్‌కి నిధులు ఎలా కేటాయించుకోవాలనే దానికి ప్రణాళికలని వేసుకోవడం జరిగింది. క్వాలిటీ విద్యుత్‌ని సరఫరా చేసుకునే విషయంలో 16.8 losses ఉండగా దానిని ఇప్పుడు 12.6 గా చేసుకునేందుకు అధికారులు, chnocrats టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ కూడా 3.2కి తగ్గింది. ఈవిధంగా వచ్చే ఖరీఫ్ కాలం నాటికి పగటి పూటనే 9గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రకటించారో అది చాలా అభినందనీయం. అది కూడా ఖచ్చితంగా సాధిస్తారనే నమ్మకం నాకు ఉంది. ప్రభుత్వం ఇప్పుడు రైతులకు ఉచిత విద్యుత్ ఏదైతే ఇస్తుందో దానిగురించి రూ.4257కోట్లు కేటాయించడం జరిగింది. ఈక్విటీ డిస్ట్రిబూషన్స్‌కి రూ.1000కోట్లు కేటాయించడం జరిగింది.

గత ప్రభుత్వాల సమయాల్లో శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీ కె.రోశయ్య గారు మరియు ఇతరత్రా ముఖ్యమంత్రులు అనేకమంది తెలంగాణ ఏర్పడితే తెలంగాణ రాష్ట్రం మొత్తం చీకట్లో మగ్గుతుందని చెప్పడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఇక్కడున్నటువంటి ప్రతిపక్షనాయకులు కూడా విద్యుత్ విషయంలో ఇలానే కష్టపడాల్సి ఉంటుందని చెబుతుంటే, అవన్నీ తప్పని మనకున్నటువంటి నిధులు సక్రమంగా వినియోగించుకొంటూ, రాష్ట్రం ఏర్పడిన ఆరు మాసాల్లోనే విద్యుత్ లోటును అధిగమించామంటే ప్రజలందరూ గౌరవ ముఖ్యమంత్రి గారిని వారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. మొదటిసారి విద్యార్థులందరూ విద్యుత్ కోతలు లేకుండా పరీక్షలు వ్రాయగలిగారు. గతంలో విద్యుత్ లోటువల్ల పరిశ్రమలన్నీ ఇక్కడినుండి తరలిపోతున్నాయని ప్రచారం చేశారు. కానీ, ప్రస్తుతం ఒక్క పరిశ్రమ కూడా తరలిపోకుండా చిన్న, మధ్య, పెద్ద తరహా పరిశ్రమలన్నీ కూడా ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నాయి. ఈరోజు ఉన్నటువంటి ఇటువంటి అద్భుతమైన ప్రగతిని తెలంగాణ ప్రభుత్వం సాధించిందంటే మిగతా రంగాలకి ఇది

సూచిక అని తెలియజేస్తున్నాను. తెలంగాణ వస్తే మీరు ఏమి చేసుకోగలరని గతంలో కొందరు మాట్లాడడం జరిగింది. తెలంగాణ వస్తే విద్యుత్‌ను నిరంతరాయంగా ఏవిధంగా సరఫరా చేసుకోగలమనే విషయాన్ని తెలియజేసినందుకు ఈ ప్రభుత్వాన్ని మరొక్కసారి అభినందిస్తూ, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ యం.శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడక ముందు, తెలంగాణ రాష్ట్రం గనుక ఏర్పడితే మీకు వచ్చే కష్టాల్లో విద్యుత్ లేకపోవడం అనేది చాలా పెద్ద కష్టమని గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసినటువంటి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీ కె.రోశయ్య గార్లు మరియు ఇతరత్రా ముఖ్యమంత్రులు తెలియజేయడం జరిగింది. చివరికి వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రెండు, మూడు సంవత్సరాలు విద్యుత్ అసలే ఉండదని, ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు చాలా నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు.

సంతోషం ఏమంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మరు క్షణం నుండి ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరా లోటు లేకుండా తెలంగాణాలోని వ్యవసాయానికి గానీ, పరిశ్రమలకు గానీ, డొమెస్టిక్‌కి గానీ నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడమనేది చాలా సంతోషకరమైన విషయం. దీనిని తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఒక విజయంగా భావించవచ్చు.

ముఖ్యంగా వేసవి కాలం మొదలుకాగానే విద్యార్థులు పరీక్షలకు ప్రిపేరవడానికి విద్యుత్ కొరత ఉంటుండేది. దానితో వారికి పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తుండేది, అనుకున్న కళాశాలల్లో అడ్మిషన్లు దొరుకుతుండేవి కాదు. ఏదేమైన నిరంతర విద్యుత్ ఇవ్వడమే కాకుండా, వచ్చే సంవత్సరం నుండి వ్యవసాయానికి పగలే నిరంతరంగా 9గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, అలాగే 2019వరకు రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉంటుందని, అదీ కూడా క్వాలిటీ విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన పనులను పరిశీలిస్తే, 100శాతం ప్రభుత్వం దీనిని సాధించితీరుతుందనే నమ్మకం మనకే కాకుండా ప్రజల్లోకి వచ్చింది. ప్రభుత్వం కూడా దానిని నిలుపుకుంటుందనే సంతోషం ఉంది.

సోలార్‌తోగాని, గాలితో గానీ, house hold wastage తో గానీ విద్యుత్‌ని తక్కువ ధరలో తయారు చేసేటువంటి అవకాశం ఏమైనా ఉందేమో ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదేవిధంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఒకవేళ నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకుండా fluctuations తో ఉన్నటువంటి విద్యుత్ సరఫరా చేస్తే 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేసినా కూడా పెద్ద ఉపయోగం ఏమీ ఉండదు. కాబట్టి fluctuations లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తే పరిశ్రమలు గానీ, కంప్యూటర్లు చెడిపోవడం గానీ, ట్రాన్స్‌ఫార్మర్స్ చెడిపోవడం గానీ జరగకుండా ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పటికే ప్రభుత్వం థర్మల్ విద్యుత్‌లో చాలినంత ఉత్పత్తి చేయడం జరిగింది. ఎంత ఖర్చయినా గానీ విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు నిధుల కొరత కూడా రాకుండా Power Finance Corporations నుండి గానీ, Rural Electrification Corporation ద్వారా గానీ నిధులు సమకూర్చుకోవడం జరిగింది.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గానీ, రైతుల ఆత్మహత్యల నివారణకు తీసుకునే చర్యలు గానీ, నిరంతర విద్యుత్ సరఫరా విషయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం లేదు. వీటిని ప్రభుత్వం ప్రజల్లోకి ఏవిధంగా తీసుకువెళ్లాలనే విషయాలపై చర్యలు చేపట్టాలని, దానిద్వారా ప్రజల్లో ఒక మంచి నమ్మకాన్ని క్రియేట్ చేసిన వారం అవుతామని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ కష్టాలుంటాయనే మాట చెబుతూ వచ్చారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో అంతా కూడా మెట్ట ప్రాంతం. ఆ ప్రాంతమంతా కూడా బోరుబావులతో వ్యవసాయం చేయవలసి వస్తుంది. అంతే కాకుండా మన తలాపున ఉన్నటువంటి కృష్ణా, గోదావరి లాంటి జీవనదుల అడుగు ప్రాంతంలోని నీటిని పైకి తీసుకురావాలంటే ఎత్తిపోతల ద్వారానే నీరు వస్తుంది. ఆ ఎత్తిపోతల ద్వారా నీరు రావాలంటే విద్యుత్ ఉండాల్సినటువంటి అవసరం ఉంటుంది. కాబట్టి విద్యుత్ మోటార్ల ద్వారా వ్యవసాయం చేయవలసి వస్తుంది. ఆ వ్యవసాయానికి అవసరమయ్యేటువంటి విద్యుత్ రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఎంతోమంది అడ్డంకులు పెడుతూ వచ్చారు. అయినా తెలంగాణే శరణ్యం లేకుంటే అరణ్యమే అని భావించి తెలంగాణ కొరకు తెగించి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత, తాను ఒకటే మాట చెబుతూ వచ్చారు. ఒక రెండు సంవత్సరాలు మాత్రం విద్యుత్ కష్టాలుంటాయనే మాట చెబుతూ వచ్చారు. కానీ దానిని అధిగమించేలా వారు నిశ్శబ్ధంగా ఆలోచన చేస్తూ

ఎన్నో ప్రణాళికలను రూపకల్పన చేసినటువంటి విషయాన్ని గమనించాము. రాష్ట్రం ఏర్పడిన మొదటి ఖరీఫ్‌లోనే విద్యుత్ కష్టాలు వస్తాయనే మాట వచ్చింది. అందరం ఊహించినట్లుగా వర్షాభావ పరిస్థితులు ఒకవైపు, బోర్లు ఎండిపోవడం అనేది రెండువైపు, విద్యుత్ లేకపోవడం అనేది మరోవైపు, కాబట్టి దీనిని ఎలా అధిగమించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు అధ్యయనం చేసి విద్యుత్ రంగంలో ఉన్నటువంటి నిపుణులతో సంప్రదింపులు చేయడం వల్ల ఒక ఆరు మాసాల్లోనే సఫలీకృతం అయ్యామనే ఉదంతాన్ని చూశాం.

ఉత్పత్తి రంగంలో కూడా ఒక్క యూనిట్ పెరిగినట్లుగా గమనించలేదు. అయినప్పటికీ కూడా సామర్థ్యాన్ని సమతుల్యం చేసేటువంటి రీతిగా సరైనటువంటి విద్యుత్ వచ్చినట్లయితే విద్యుత్ మోటార్లు అన్నీ కూడా కాలిపోకుండా ఉంటాయని భావించి సరైన సామర్థ్యం వచ్చే లైన్లు ఉండేట్లుగా చర్యలు చేపట్టడం జరిగింది.

ఇటు పరిపాలనా పరమైన విషయాన్ని గమనిస్తే సమర్థత కలిగినటువంటి అధికారులను నియామకం చేయడం వల్ల విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా అందే అవకాశం ఏర్పడింది. కానీ, దీర్ఘకాలికంగా ప్రణాళికలు ఉండాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో రామగుండం ప్రాంతంలో, ఖమ్మం జిల్లాలోని మణుగూరు మరియు వరంగల్ జిల్లాలోని భూపాలపల్లిలో ఎక్కువగా బొగ్గు ఉత్పత్తి కేంద్రాలున్నాయని ఆలోచించి నల్గొండ జిల్లాలోని దామరచర్ల ప్రాంతంలో కొత్తగా విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రామగుండం థర్మల్ ప్రాజెక్టులో సుమారు రూ.30,232కోట్లతో పిఎఫ్‌సి, ఆర్‌ఈసి సంస్థల ద్వారా ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని మణుగూరులో 1,080మెగావాట్లతో డిసెంబరు 2016లో విద్యుత్ ఉత్పత్తి మొదలయ్యేట్లుగా, కొత్తగూడెంలో 800మెగావాట్లు డిసెంబరు 2017కు వచ్చేట్లుగా, దామరచర్లలో 4000మెగావాట్లు డిసెంబరు 2018వరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యేట్లుగా ప్రభుత్వం ప్రణాళికలు రూపకల్పన చేయడం జరుగుతోంది.

అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి అటవీ మరియు పర్యావరణ క్లియరెన్స్ పొందేటువంటి అవకాశం ఏర్పడింది. మన దగ్గర ఉండేటువంటి బొగ్గు సరిపోదు గనుక, కేంద్రం నుండి దిగుమతి అయ్యేటువంటి బొగ్గు అనుసంధానాన్ని చేదించే విధంగా ప్రాజెక్టుల నిర్వహణ కొరకు బాయిలర్లను రూపొందించుకోవడం జరిగింది. అంతే కాకుండా రామగుండంలో 4000మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు కూడా ఎన్‌టిపిసి ద్వారా పని ప్రారంభించేటువంటిది జరుగుతోంది. కొత్తగా రెండు 800మెగావాట్ల ప్రాజెక్టులను ప్రారంభించేందుకు టెండర్లను కూడా పిలవడం జరిగింది. ఇదంతా కూడా ఉత్పత్తి రంగంలో గణనీయమైనటువంటి మార్పు రావాలని, అప్పుడేనా తెలంగాణ అంతా కూడా సస్యశ్యామలం అవడానికి అవకాశం ఉంటుందని ఎన్నికల ప్రణాళికలో ఒక్కొక్క నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు నీరందిస్తామని చెప్పాము. కాబట్టి ఆ లక్ష ఎకరాలకు నీరందించేందుకు విద్యుత్ లోటు ఉండవద్దనే ఉద్దేశ్యంతో ఇటువంటి ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభిస్తున్నాము. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ప్రైవేటు రంగాలలో విద్యుత్ ఉత్పత్తి కాకుండా కేవలం పబ్లిక్ రంగంలోనే విద్యుత్ ఉత్పత్తి చేయాలనే సంకల్పంతో విద్యుత్ కేంద్రాలను ప్రారంభించడమనేది ఎంతో హర్షించదగిన విషయమనే మాట ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

అదేవిధంగా గతంలో భూపాలపల్లిలో ఒక ప్రాజెక్టు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అక్కడ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం బ్రహ్మాండంగా ఉంది. అదే ప్రాంతంలో రెండవ దశ విద్యుత్ ప్లాంటు ఉండాలనే ఉద్దేశ్యంతో దాని కార్యక్రమాలు కూడా రూపకల్పన చేయడం జరుగుతోంది. పబ్లిక్‌రంగ సంస్థ అయినటువంటి సింగరేణి కాలరీస్ ద్వారా 1200మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని చేసేటువంటి ప్లాంటును ప్రారంభించడానికి కూడా ప్రణాళికలు చేయడం జరుగుతోంది. 600మెగావాట్లతో ఉత్పత్తి అయ్యేటువంటి ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేయడం జరుగుతోంది.

ఒక్కొక్క ప్రాజెక్టు నుండి ఒక్కొక్క సంవత్సరం విద్యుత్ ఉత్పత్తి అయ్యేటువంటి అవకాశాలున్నాయి. కాబట్టి, అంతవరకు విద్యుత్ సమస్యలు రావద్దనే ఉద్దేశ్యంతో మిగులు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాము. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల డిసెంబరు 2016వరకు ఒకవెయ్యి మెగావాట్ల విద్యుత్‌ను దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నట్లుగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఛత్తీస్‌ఘడ్ నుండి విద్యుత్‌ను దిగుమతి చేసుకునేందుకు అనుకూలంగా ఉండేందుకు నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి వద్ద విద్యుత్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఆ స్టేషన్ డిసెంబరు 2016వరకు పూర్తి అవుతుందని తెలియజేస్తున్నాను. M/s Thermal Power Tech. Corporation of India ద్వారా కూడా 840మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేయాలనే ప్రయత్నం కొనసాగుతోంది. 2018నాటి వరకు Central Generating Stations(CGS) నుండి 700మెగావాట్ల విద్యుత్‌ను కూడా కొనుగోలు చేసేటువంటి అవకాశం ఉంది.

ప్రాణహిత-చేవెళ్లకు తుమ్మిడిహట్టి ద్వారా నీరు తీసుకువచ్చినట్లైతే అక్కడ సామర్థ్యం తక్కువగా ఉంటుంది కాబట్టి కాళేశ్వరం వద్ద సుమారు 150రోజులు నీరు నిల్వ ఉండేందుకు వీలుందని అక్కడ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రయత్నం జరుగుతుంది. అక్కడినుండి ప్రాణహిత చేవెళ్లకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తీసుకురావాల్సి ఉంటుంది. కాబట్టి దానికి కూడా విద్యుత్ అవసరం ఉంటుంది. దానిద్వారా సుమారు 1260టిఎంసీల నీటిని పొందే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ఇటువంటి ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ అవసరం వస్తుందనే ముందుచూపుతో విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

**1.00 ம.** ఇదే కాకుండా మన పాలమూరు జిల్లాలో ప్రత్యేకంగా మహబూబ్‌నగర్ జిల్లాలో సౌరవిద్యుత్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి, అక్కడ 215 మెగావాట్ల సౌరవిద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించటానికి ఇప్పటికే అనుమతి ఇవ్వటం జరిగింది. దాంట్లో కూడా, సుమారు 3300 మెగావాట్ల సౌరవిద్యుత్‌ను 2016వ సంవత్సరం డిసెంబర్ నాటికి వస్తుందని అంచనా వేస్తున్నాము. 2000 మెగావాట్ల సౌరవిద్యుత్ రెండవ దశలో వస్తుందని అంచనా వేస్తున్నాము. తద్వారా ఇటు సౌరవిద్యుత్ ద్వారా, థర్మల్ విద్యుత్ ద్వారా, హైడల్ ఎలక్ట్రిసిటీ ద్వారా కూడా మనం ప్రాజక్టులను ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇవన్నీ కూడా పూర్తయినట్లైతే, తెలంగాణాకు పుష్కలంగా కరెంటు వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది. దానివల్ల మన తెలంగాణాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో జలాశయాలు పుష్కలంగా నిండి, కాకతీయుల సామ్రాజ్యాన్ని తలపించేటట్లుగా ఉంటుంది. చెరువులు నిండినట్లయితేనే మన వ్యవసాయాలు అన్ని కూడా సస్యశ్యామలం అవటానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు కూడా చెరువులన్నీ నింపుతున్నాము. జలాశయాలను నింపటానికి గోదావరి , కృష్ణా వాటరు అంతా కూడా విద్యుత్ ద్వారా ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకు వచ్చి, తద్వారా ఈపథకాలన్నీ కూడా పూర్తిచేయాలని ఆలోచన చేస్తున్నాం.

ఇదే కాకుండా గ్యాస్ ఆధారితమైనటువంటి కరెంటు ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించడానికి, ఇవ్వాళ శంకరం పల్లి ద్వారా నేదునూరు దగ్గర రెండు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించి గ్యాస్ ఆధారితమైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించాలని కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపటం జరిగింది. అక్కడ నుంచి ఆమోదం లభించినట్లయితే అక్కడ కూడా గ్యాస్ ఆధారితమైన ప్రాజెక్టు రావటానికి అవకాశం ఉంటుంది. ఇవన్నీ పూర్తయినట్లైతే, కరెంటు ఇబ్బంది ఉండదనే భావనతో దాని మీద ఎక్కువగా మన రాష్ట్రప్రభుత్వం కేంద్రీకరణ చేస్తుంది. మనమందరం దానిని అభినందించాలి. ఇవన్నీకూడా పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నాము. ఇవన్నీ పూర్తయినట్లయితే, మన తెలంగాణ ప్రాంతానికి ఎక్కడా కూడా ఏ ఇబ్బంది లేకుండా ఇటు గృహావసరాల కొరకు , అటు వ్యవసాయానికి పుష్కలంగా విద్యుత్ రావటానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వచ్చే సంవత్సరం 2016 మార్చి నాటి వరకు ఉదయం పూటనే 9 గంటల విద్యుత్ కరెంటుని ఇచ్చి న భూతో న భవిష్యత్ అనేటట్లుగా చేయాలనే సంకల్పం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు పూర్తయినట్లతే రైతాంగానికి చెప్పిన విధంగా 2019 ఎన్నికల నాటి వరకు కరెంటు కోత లేకుండా చూడటానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా నీటి ఇబ్బంది లేకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఇంటింటికి నల్లా ద్వారా నీళ్లు ఇవ్వటానికి అవకాశం ఉంటుంది. వీటన్నింటికీ విద్యుత్తే ఆధారం కాబట్టి విద్యుత్ పుష్కలంగా ఉత్పత్తి చేయటానికి మన శక్తి యుక్తులన్నీ ఉపయోగించాలని, రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ, దీనిమీద నాలుగు మాటలు మాట్లాడటానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد سلیم (Janab Mohammed Saleem): شروع کرتے ہوئے سب سے پہلے میں چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں اور اس کے لئے میں سی ایم صاحب کو مبارکباد دیتا ہوں۔ جب تلنگانہ الگ ہوا، آندھرا الگ ہوا اور پورے کرنٹ کے ساتھ لے کر چلے گئے آندھرا کو، تلنگانہ میں پورا اندھیرا کر دئے۔ کانگریس کے دور میں الگ ہوا وہ کانگریس حکومت کا کام تھا ہو یا گاندھی ہو یا کوئی بھی ہو یا وزیر اعظم ہو، انصاف سے تلنگانہ کو الگ کرنا چاہئے تھا، تلنگانہ کے ساتھ ناانصافی ہوئی جس کی وجہ سے آج تلنگانہ الگ ہوا، آج اگر تلنگانہ کے ساتھ انصاف کرتے تو آج تلنگانہ الگ نہیں ہوتا تھا، united رہتا تھا، کیونکہ تلنگانہ کے employees نہیں دئے اور تلنگانہ کے بچوں کو بیکار کر دئے اور ناکارہ کر کے رکھے ہیں۔ یہ ٹھیک ہے کہ پاور پلانٹ شفٹ کر کے آندھرا میں، یہاں پر پاور پلانٹ نہیں تھا۔ آج ہمارے سی ایم صاحب آنے کے بعد، آج ہمارے چندر شیکھر راؤ صاحب آنے کے بعد 2014 میں جو کرنٹ خسارہ میں تھا، آج دن بدن surplus جا رہا ہے، دن بدن پاور پلانٹس میں اضافہ کرنے کی سی ایم صاحب کوشش کر رہے ہیں۔ کسانوں کو کرنٹ دیں گے اور گھر گھر کرنٹ دیں گے، کبھی لائٹ بند ہونے کا سوال ہی نہیں ہے۔ جیسا یوروپین ممالک میں ہے، باہر ہے ویسا ہی سی ایم صاحب ہماری ریاست کو بنا کر رکھیں گے، کیونکہ سی ایم صاحب باہر کے بھی دورے کر رہے ہیں، کرنٹ کے لئے بھی technology کون سی استعمال کرتا ہے، کیا کرتا ہے اس کے لئے بھی دیکھ رہے ہیں۔ سی ایم صاحب رات دن پانی اور کرنٹ کے لئے 12,12، 15,15 گھنٹے کہیں بھی رہتے ہو camp office میں رہتے ہو یا Secretariat میں continuously میٹنگ لے کر لوگوں کو کیا فائدہ پہنچایا جائے، غریبوں کو کیا فائدہ پہنچایا جائے، زراعت کو کیسے فائدہ پہنچایا جائے، یہ آج تک ساٹھ سال میں کسی حکومت نے نہیں کیا، نہ کانگریس نہ TDP، اور نہ کسی حکومت نے کیا مگر ہمارے سی ایم چندر شیکھر راؤ صاحب کر کے دکھا رہے ہیں۔ کانگریس کے دور میں بھی گرمی کے دنوں میں ہمیشہ کرنٹ چار، چھ، آٹھ گھنٹے غائب ہوتا تھا مگر ہمارے سی ایم صاحب نے تلنگانہ الگ ہونے کے بعد کر کے دکھایا، ایک example دیا، آج کی تاریخ میں ہمارے پاس surplus current ہے، ہر ریاست میں کرنٹ کا پرابلم ہے، ہمارے پاس حیدرآباد میں ہو یا تلنگانہ میں ہو، کسی صورت میں مئی کے مہینہ میں ہو، 60 سال کی تاریخ میں، میں جب سے دیکھ رہا ہوں، چار گھنٹے، چھ گھنٹے بند ہوتا تھا۔ پہلی بار تلنگانہ الگ ہونے کے بعد چندر شیکھر راؤ صاحب کا کارنامہ یہ ہے کہ بچوں کو کرنٹ ملا، پورے گھروں کو کرنٹ ملا، گاؤں کے چھوٹے چھوٹے گھروں کو کرنٹ ملا، اور آنے والے ایک دو سال کے عرصے میں ان شاء اللہ تعالیٰ، پورے تلنگانہ میں گھر گھر کو کرنٹ ملے گا، گھر گھر کو پانی ملے گا اور جو غریب لوگ ہیں، وہ غریب نہیں رہیں گے۔ ہمارے سی ایم صاحب غریب، امیر بول کر نہیں دیکھتے، سب کو دیکھتے ہیں، کوئی پیسے والا ہے بول کر توجہ نہیں رتی، انسانیت ہے، اور کیا انسان کو promote کرنا، کیا غریب لوگوں کو آگے بڑھانا، یہ دیکھتے ہیں۔ کانگریس والے لوگ بس بول کر گھر بنائے، مگر وہاں پر کتے لوٹ رہے ہیں۔ وہاں پر طریقہ کا system ہی نہیں ہے۔ آج ہمارے سی ایم صاحب seriously لے کر گھر گھر پھر کر جن غریب لوگوں کو گھر نہیں ہے، وہ بیڈروم کا فلاٹ بنا رہے ہیں، کسی کو ایک بیڈروم کا فلاٹ بنا رہے ہیں، جو بھی ہو وہ برابر

ہے commitment کہ اس کو پورے طریقے سے ہمارے سی ایم صاحب کریں گے اور آنے والے وقت میں ہماری حکومت کو ان شاء اللہ تعالیٰ 20 سال تک چھینے کا سوال ہی نہیں ہے، کیونکہ ایک example یوں دے کہ کرنٹ کا جتنا problem تھا، industry پریشان رہتی تھی، اور کسان پریشان رہتے تھے، کانگریس کے دور میں بہت ساری خودکشیاں ہوئیں، اور TDP کے دور میں تلنگانہ کا پورا agriculture ہی برخواست کر دیا تھا ان لوگوں نے۔ سب آندھرا والوں کو دیکھ رہے تھے مگر آج چندر شیکھر راؤ صاحب آنے کے بعد کرنٹ اتنا surplus لائیں گے کہ کسانوں کو بھی آنے والے پانچ سالوں میں کرنٹ بھرپور ملے گا اور غریب اور امیر سب کو کرنٹ ملے گا۔ اس کے ساتھ ہی خدا حافظ۔

శ్రీ సబావత్ రాములు నాయక్(నామినేటెడ్) : అధ్యక్షా, విద్యుత్ గురించి మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించిన మీకు గౌరవ సభ్యులకు, నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2001 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి గారు ఆ రోజులలో ఒక ఉద్యమ నాయకుడుగా ఉండేవారు. ముఖ్యమంత్రి గారు నన్ను నామిత్రుడైన కర్నె ప్రభాకర్‌ను "ఎక్కడ ఉన్నారు తమ్మీ" అని అంటే సబ్‌స్టేషన్ల దగ్గర లేకుంటే విద్యుత్ సరఫరా విషయమై రోడ్లపైన ధర్నా చేస్తున్నామని చెప్పేవాళ్లం. ఆ రోజులలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతులు కరెంటు అడిగితే, వారిని పిట్టలను కాల్చినట్లు కాల్చి, రౌడీషీటర్లుగా ప్రభుత్వం చెప్పటం జరిగింది. వీరు రైతులే కాదు, సిటీకి సంబంధించిన రౌడీషీటర్లని, గొడవ చేయటానికి బషీరాబాగ్‌కి వచ్చారన్న ప్రభుత్వాలు ఈ రోజు నామరూపాలు లేకుండా పోయాయి.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మీకు విద్యుత్ ఉండదు, విద్యుత్ సమస్య ఎక్కువగా ఉండి, కటిక రాజ్యంలా ఉంటుందని శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులలో ప్రభుత్వం తరఫున రాసి పంపించారు. భగవంతుని దయ వలన, తెలంగాణప్రజల అదృష్టం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాలేదు. ఆరోజు శ్రీ రామునికి 14 సంవత్సరాలు వనవాసం తరువాత అక్కడ పట్టాభిషేకం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ వచ్చిన 14 సంవత్సరాల తరువాత, విద్యుత్‌కు సంబంధించి మాకు చాలా ఆందోళన వుంది. విద్యుత్ తప్పకుండా సరఫరా చేయటం జరుగుతుందని మేము చెప్పాము. ఆరోజులలో రోశయ్య సర్కారు కానీ, కాంగ్రెస్‌పార్టీ సర్కారులో కిరణ్ కుమార్ రెడ్డి గారు కానీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు కరెంటు పోతుందో, ఎప్పుడు ఫ్యాన్లు తిరుగుతాయో తెలియక, అట్టలు తెచ్చుకుని గాలి ఊపుకొనేవాళ్లం. ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు వచ్చిన తరువాత రైతులకు ఈ సంవత్సరంలో ఎక్కడ కూడా కరెంటు పోయినట్లు కనిపించడం లేదు. అంతకు ముందు 2012 సంవత్సరంలో పరిశ్రమలకు కరెంటు సరఫరా చేయలేమని సెలవులు ప్రకటించారు. వారానికి 3 సార్లు మీరు పరిశ్రమలు నడుపవద్దని ప్రభుత్వం తరఫున ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది. కాని ప్రస్తుతం ముఖ్యమంత్రిగారు ఎక్కడైతే విద్యుత్ ఉత్పత్తి జరగాలో, అక్కడ విద్యుత్ ఉత్పత్తి లేకపోయినా కూడా, కరెంటు ఇబ్బంది ఉన్నా కూడా పొరుగు రాష్ట్రాలతో మాట్లాడి ఛత్తీస్‌ఘడ్‌తో, ఇంకా అనేక రాష్ట్రాలతో మాట్లాడి 24 గంటలు కరెంటు సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వచ్చే సంవత్సరం నుంచి రైతులకు ఉదయం పూట 9 గంటలు కరెంటు ఇస్తామని ప్రభుత్వం ఒకవైపు ప్రకటన చేస్తుంటే, ప్రతిపక్షాలు ఇంకా ఆందోళన చేసే పరిస్థితిలో ఉన్నాయి. కానీ ఆరోజులలో ఎక్కడైతే వ్యవసాయం ఉందో, అక్కడకు విత్తనాలను నేను నామిత్రుడు మోసుకొని పోయి, ఆ వరి పంట కోసి రోడ్డుమీద పడేసి ఇదిగో ఇవి ఎండి పోయాయని ప్రభుత్వానికి చూపిన మాపైన కేసులు పెట్టి జైలుకు పంపడం జరిగింది.

విద్యుత్ మీద ధర్నాలు కనుక చేస్తే "మీరు మమ్ములను disturb చేస్తున్నారు, ప్రతిరోజు వీళ్లకు పని ఏమీ లేదు, వీరు రైతుల పక్షపాతిగా నిలబడుతున్నారు, రైతులను గ్రామాల నుంచి తీసుకు వచ్చి వేలాది సంఖ్యలో రోడ్లమీద కూర్చోపెడుతున్నారు, సబ్‌స్టేషన్ ముట్టడి చేస్తున్నారు" అనే విధంగా గతంలో మా మీద అనేక కేసులు పెట్టారు. ఆ కేసుల మీద ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నాం. కాని అదృష్టవశాత్తు ఇవ్వాళ మా ప్రభుత్వం ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఎక్కడైనా గ్రామాలలో, మారుమూల గిరిజన తండాలలో, గిరిజన గూడాలలో ఎక్కడకు వెళ్లినా, "కరెంటు పరిస్థితి ఏ విధంగా ఉందని" అంటే చాలా బ్రహ్మాండంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం ఇస్తున్న పింఛను, సన్నబియ్యం విషయంలో గానీ ఈరోజు అందరికంటే ఎక్కువగా రైతులు కరెంటు ఇవ్వడంతో ఆనందంగా ఉన్నారు.

నేను మొన్ననే జైపూర్ వెళ్లడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో మార్చి నెల వరకు జైపూర్ BHEL వారు అక్కడ పవర్ ప్లాంట్ ప్రారంభిస్తున్నారు. 1200 మెగా వాట్ల విద్యుత్ మార్చి నెలలో వస్తే, ఇంకా బ్రహ్మాండమైన కరెంటు మనకు అందుబాటులోకి వస్తుంది. గతంలో కొన్ని ప్రభుత్వాల వారు 2004వ సంవత్సరం ఎన్నికల్లో మాట్లాడుతూ, కరెంటు ఉచితంగా ఇస్తే, మీరు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలి అనే పద్ధతిలో మాట్లాడారు. ఇంకో ప్రభుత్వం మేము రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని చెప్పటం తప్పా

ఏ సమయంలో వస్తుంది, ఏ సమయంలో పోతుందనేది, ఏవిధంగా ఉంటుందనేది చెప్పలేదు. గతంలో మా నియోజకవర్గాలలో రాత్రిపూట కరెంటు సరఫరా లేక, వ్యవసాయానికి వెళ్లేటప్పుడు పాము కాటుకు గురై ఒక్కొక్క నియోజకవర్గంలో 25 నుంచి 40 మంది వరకు ఆ చేనులలో పాముకాటుకు గురయ్యేవారు. కానీ ఈ సంవత్సరం చూస్తూ ఉంటే, కరెంటు బ్రహ్మాండంగా ఉంది కానీ, వర్షాలు సరిగా పడక కొంచెం ఇబ్బందిగా ఉంది. ప్రకృతి కనుక సహకరించి వర్షాలు కురిస్తే, మనం బ్రహ్మాండంగా కరెంటు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. కరెంటు ఉత్పత్తి విషయంలో, సంక్షేమం విషయంలో చాలా పకడ్బందీగా మన ముఖ్యమంత్రిగారు, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారు కష్టపడి మనకు కరెంటు సరఫరాలో ఇబ్బంది లేకుండా చేయాలని ఆలోచన చేస్తున్నారు. కానీ ఈ 5 సంవత్సరాలలో మనం వేరే రాష్ట్రానికి కరెంటు అమ్మేట్లుగా ఉండాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మొట్టమొదటుగా విద్యుత్ సరఫరా లఘుచర్చపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఈ రాష్ట్ర విభజన కంటే ముందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ, తెలంగాణ విభజన జరిగితే చీకట్లో ఉండవలసిన పరిస్థితి మీకు వస్తుంది, మీరు ఏమో అనుకుంటున్నారు, విద్యుత్ సంక్షోభంలో మునిగిపోతారని చెప్పారు. అదే తీరుగా శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు కూడా రాష్ట్ర విభజన జరిగితే విద్యుత్ ఇబ్బందులు బాగా ఉంటాయని చెప్పడం జరిగింది. అందుకే బిల్లులో కూడా అన్ని అంశాలలో ఆంధ్రప్రదేశ్‌కు 58 శాతం, తెలంగాణకు 42 శాతం కేటాయింపులు ఇస్తే, విద్యుత్ విషయానికి వచ్చే వరకు తెలంగాణకు 54 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 46 శాతం కేటాయించినప్పటికీ ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు మనకు ఆ విధంగా విద్యుత్‌ను కేటాయించలేదు. కేంద్ర ప్రభుత్వానికి మనం ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా కూడా దీనిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయినప్పటికీ కూడా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు గారు అహర్నిశలు కష్టపడి, వారు ఒక టార్గెట్ పెట్టుకుని, ఏది ఏమైనా ఈ రాష్ట్రానికి విద్యుత్ సంక్షోభం రాకూడదని, రైతులకు ఇబ్బంది కలుగనీయవద్దని, డొమెస్టిక్ సర్వీసులకు, పరిశ్రమలకు ఇబ్బందులు కలుగనీయవద్దనే ఉద్దేశ్యంతో వారు ఎన్నో టెక్నిక్స్ ఉపయోగించారు.

గతంలో ఉన్న అధికారులే ఇప్పుడున్నప్పటికీ వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఏ రకంగా విద్యుత్ కొనాలని షార్ట్‌టర్మ్ కండిషన్స్ పెట్టుకుంటూ, అదేవిధంగా పవర్ పర్చేజ్ ఎక్సేంజ్‌లో నిత్యం పాల్గొంటూ ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతుంది, ఏవిధంగా చేస్తే మనకు విద్యుత్ సరఫరా అవుతుందనే ఉద్దేశ్యంతో వారు పనిచేస్తున్నారు. ఇందిరా పార్కు దగ్గర, ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, చిన్నతరహా పరిశ్రమల వారు విద్యుత్ కోసం గతంలో ధర్నాలు చేస్తుండేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అటువంటి ధర్నాలు ఏమీ జరుగలేదు. గతంలో ఎప్పుడూ శాసనసభ సమావేశాలు జరిగినా, శాసనపరిషత్తు సమావేశాలు జరిగినా కరెంటు కోతలు బాగా ఉన్నాయని, లాంతర్లు తీసుకుని, ఎండిపోయిన గడ్డి తీసుకుని సభ్యులు వచ్చే వారు. గత 30 సంవత్సరాల నుండి ఎప్పుడూ కూడా వేసవి కాలంలో విపరీతమైన కోతలు ఉండేవి, కానీ మొన్న వేసవికాలంలో ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం జరిగింది.

గతంలో మోటార్లు కాలిపోతే గ్రామాలలో మోటార్లు రిపేరు చేసే చాలా మందికి గిరాకీ ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వాళ్లంతా కూడా చేతులు ముందు పెట్టుకుని కూర్చున్నారు. అంటే వాళ్లకు పని లేకుండా, గ్రామాలలో మనం నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం వల్ల విద్యుత్ మోటార్లు కాలిపోవడం లేదు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం జరుగుతుంది. సబ్‌స్టేషన్లు కట్టించడం జరుగుతుంది. ఇవి చేసుకుంటూనే, అదనంగా పెద్ద ఎత్తున విద్యుత్ ప్రాజెక్టులు మనం కట్టిస్తున్నాం. అది కూడా ఎవరితోనో కాకుండా బి.హెచ్.ఇ.ఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థతోనే అలాంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నాం. అదేవిధంగా ఫారెస్ట్ క్లియరెన్స్ విషయాన్ని కూడా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, తక్షణమే ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చుకోవడం జరుగుతుంది. ఏవిధంగా చేస్తే మనం రానున్న రోజుల్లో విద్యుత్ కష్టాలను అధిగమించిగలుగుతామో అదే విధంగా Step by step ముందుకెళతాము. హైడల్ ప్రాజెక్టుల ద్వారా కూడా మనకు విద్యుత్ రావడం లేదు, అయినప్పటికీ కూడా ఈరోజు మనం ప్రాపర్ మెయింటెనన్స్ చేయడం వలన, తక్కువ ధరతో కొనుగోలు చేసి, రైతులకు, పరిశ్రమలకు విద్యుత్‌ను ఇవ్వడం జరుగుతుంది.

ఈ రోజు The world best policy గా మనం పరిశ్రమల పాలసీని తీసుకువచ్చాం. గౌరవ ముఖ్యమంత్రిగారు జూన్ 12 వ తేదీన హైటెక్స్‌లో పరిశ్రమల పాలసీని లాంచ్ చేసిన రోజు నేను కూడా పాల్గొనడం జరిగింది. చాలా మంది వివిధ దేశాల రాయబారులు వివిధ ప్రపంచ దేశాలనుంచి వచ్చిన వాళ్లందరు కూడ ఈ యొక్క

పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను చూసి అప్రిషియేట్ చేయడం జరిగింది. అంతే కాకుండా సీమాంధ్రాకు చెందిన బిజినెస్-మెన్, జి.వి.కె లాంటి వారికి కూడా చక్కగా ఇక్కడ విద్యుత్ ఇస్తున్నారు. అందుకే పరిశ్రమలు వస్తున్నాయి. పరిశ్రమలకు అనుకూలమయిన వాతావరణం ఈ హైదరాబాద్ చుట్టు ప్రక్కల తెలంగాణాలో ఉన్నది అని ప్రతిఒక్కరు మన పరిశ్రమల పాలసీని ప్రశంసించటం జరుగుతుంది. ఇవాళ విద్యుత్ సక్రమంగా ఉండటంవల్ల ఎన్నో పరిశ్రమలు ఇక్కడకు వచ్చే అవకాశం ఉంది. ఆ పరిశ్రమల వల్ల ఎంతో మంది పేదలకు, సాంకేతిక నిపుణులకు కూడా ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతున్నాయి. ఆ రకంగా మన ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా ఈ కార్యక్రమాన్ని చేపట్టటం వల్లనే ఇవన్నీ కూడా సాధ్యమవుతున్నాయి.

**1.20 మ.** అధ్యక్షా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు విద్యుత్‌శాఖ మంత్రిగా పనిచేసారు. ఆ కాలంలో ఎన్నో ఇబ్బందులు. ఎప్పుడు చూసినా విద్యుత్ కోతలే. పగలు, రాత్రి అని లేదు. పట్టణాలు, గ్రామాలు చీకటితో ఉండేవి. తెలుగు దేశం హయాంలో చూసినట్లైతే, బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపిన విషయం మనం మరిచిపోలేము. కరెంటు కొరకు ఇలా గతంలో ఎన్నో ఉద్యమాలు జరిపారు ప్రజలు, రైతులు. ఆ రకంగా ఆ రెండు ప్రభుత్వాలు విఫలమయినాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత నాణ్యమైన విద్యుత్తును అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది.

ఈ రోజున వ్యర్థపదార్థాల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే పద్ధతి వచ్చింది. ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహించి, ప్రచారంలోకి తీసుకురావాలి. ఈ రోజున స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ అనే నినాదం బాగా వ్యాప్తిలోకి వచ్చింది. మనం చేపడుతున్న ఈ కార్యక్రమాల ద్వారా నిర్మూలింపబడే చెత్తను విద్యుత్తు ఉత్పత్తికి వినియోగించినట్లైతే, రెండు లాభాలు ఉంటాయి. ఒకటి పరిసరాలు శుభ్రంగా ఉంటాయి, మరొకటి విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు.

అదే విధంగా సోలార్ ఎనర్జీ కూడా ఈ రోజు మంచి ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. ఇప్పటికే 2000మెగావాట్ల కొరకు ప్రభుత్వం టెండర్లను పిలవడం జరిగింది. సోలార్ విద్యుత్తును బాగా ప్రోత్సహించి, ప్రచారంలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఈమధ్య కాలంలో గృహావసరాలకు కూడా సోలార్ విద్యుత్తును ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇచ్చి, ఈ విధానాన్ని ప్రోత్సహిస్తున్నది. మేము ఉంటున్న ఇంటిపైన ఒక సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానివల్ల కరెంటు బిల్లు ఎంతో ఆదా అవుతున్నది. గతంలో మూడు వేల రూపాయలు వచ్చే బిల్లు ఇప్పుడు కేవలం ఎనిమిది వందలకు మించడం లేదు. వినియోగదారులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుంది కాబట్టి, సోలార్ ఎనర్జీని ప్రోత్సహించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే వ్యవసాయదారులు కూడా బోరుబావులకు సోలార్ ఎనర్జీని ఉపయోగించడం ఎంతో లాభదాయకం. పగటి పూట సూర్యరశ్మికి కొదువ ఉండదు కాబట్టి, రైతులకు మంచి విద్యుత్తు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. జైహింద్.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, విద్యుత్ అంశం జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మానవాళికి నీరు, ఆహారం ఎలాగైతే అత్యవసరమో, అలాగే విద్యుత్తు కూడా అంత ప్రాధాన్యత సంతరించుకున్నది. మనకు ప్రత్యేక రాష్ట్రం వచ్చే నాటికి రాష్ట్రంలో విద్యుదుత్పత్తి కేవలం 4365మెగావాట్లు ఉండేది. అందులో జల విద్యుత్తు 2081.26మెగావాట్లు. ఈ రోజు పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. వర్షాలు లేకపోవడం వల్ల, జల విద్యుదుత్పత్తి తగ్గిపోయింది. కేవలం బొగ్గు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారానే కరెంటు ఉత్పత్తి జరుగుతున్నది. కాని వినియోగం మాత్రం చాలా ఎక్కువగా పెరిగిపోయింది. వ్యవసాయం, పరిశ్రమలు, ఇంకా సర్వీస్ రంగంలో విద్యుత్తు చాలా అత్యవసరంగా మారిపోయింది. నేడు రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల, పూర్తిగా కరెంటుపై ఆధారపడి, బోరుబావులను ఉపయోగించుకుంటూ వ్యవసాయం కొనసాగిస్తున్నారు. మన తెలంగాణలో హైదరాబాద్‌ను మినహాయిస్తే, తొమ్మిది జిల్లాలలో ఇదే పరిస్థితి మనకు కనబడుతుంది. రాష్ట్ర విభజన సందర్భంగా మనకు సీలేరు, కృష్ణపట్నం నుండి గానీ లేదా సాంప్రదాయేతర రంగాలనుండి గానీ కేటాయించబడిన విద్యుత్తును రాకుండా అడ్డుకున్నారు. అందువల్ల మనకు కొంత ఇబ్బంది ఏర్పడింది. అయినప్పటికీ మన ముఖ్యమంత్రిగారు 3300మెగావాట్ల విద్యుత్తును, ఎంత డబ్బు ఖర్చయినా వెనుకాడకుండా కొనుగోలు చేసి, ఇటు రైతాంగానికి, అటు పరిశ్రమల వర్గాలకు, గృహావసరాలకు గాని ఎలాంటి కష్టము కలగనివ్వకుండా, ఆదుకుని, ప్రజలందరి అభిమానం చూరగొన్నారు. గత ప్రభుత్వ పాలకుల హయాంలో వేసవి రాకముందే విద్యుత్ కోతలు మొదలయ్యేవి. వారు ఆరు గంటల కరెంటును ఇచ్చినప్పటికీ ఆ సరఫరాను మూడు విడతల్లో రెండు గంటల చొప్పున ఇచ్చిన సంగతి మనకు తెలుసు. రైతులు బోర్ మోటరు వేస్తే, నీళ్లు పొలం దాకా

వెళ్లని పరిస్థితి ఉండేది. అలాంటి అస్తవ్యస్త పరిస్థితుల్లో కరెంటు సరఫరా ఉండేది. కాని ఈ రోజు రైతాంగానికి అలాంటి ఇబ్బందులు లేవు. ఖరీఫ్‌లోగాని, రబీలోగాని ఎటువంటి కోతలు లేకుండా కరెంటు సరఫరా చేసిన ఏకైక ప్రభుత్వం ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను.

కొత్తగూడెం, దామరచర్ల నుండి తెలంగాణ జెన్‌కో ద్వారా 5880 MW విద్యుదుత్పత్తికి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. దీని ప్రకారం వచ్చే మూడేళ్లకు డిసెంబర్ 2016, డిసెంబర్ 2017 మరియు డిసెంబర్ 2018 నాటికి మొత్తం 5880 మెగావాట్ల విద్యుత్తును ప్రజలకు అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా రామగుండం నుండి 4000మెగావాట్ల విద్యుత్‌ను NTPC ద్వారా ఉత్పత్తి చేయడానికి ఒప్పందం కుదిరింది. అందులో భాగంగా వారు రూ.21,000కోట్ల చెక్కును మన ముఖ్యమంత్రిగారికి అందచేయడం జరిగింది. విద్యుత్తు ఉత్పత్తి విషయంలో ముఖ్యమంత్రిగారు ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో దీనిని బట్టి మనకు అర్థమవుతున్నది. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి వారు కృత నిశ్చయంతో ఉన్నారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కొరకు స్వయంగా ముఖ్యమంత్రిగారే అక్కడకు వెళ్లడం మనకు తెలుసు.

నిజామాబాద్ జిల్లా, మిట్టపల్లి మండలంలో 765 KV Sub-Station రూ.400కోట్ల ఖర్చుతో నిర్మాణం జరుపుకుంటున్నది. అలాగే వార్ధామహేశ్వరం లైనుకు రూ.400కోట్ల వ్యయంతో శ్రీకారం చుట్టి 765 KV Sub-Station పనులు మొదలుపెట్టారు. రాబోయే రోజులలో కరెంటుకు ఎటువంటి కొరత ఏర్పడకుండా, ప్రభుత్వం ముందుచూపుతో పనిచేస్తున్నదని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. అంతేకాకుండా, రాబోయే మూడేళ్లలో అంటే 2018 నాటికి 24,000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి రూ.91,000కోట్ల ఖర్చుతో ప్రణాళికలు సిద్ధం చేసారంటే, వారి దూరదృష్టిని మనం ఇక్కడ గమనించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన కరెంటును అందించడానికి వారు కట్టుబడి ఉన్నారు. గత పాలకులు కరెంటు ఉత్పత్తికి ఆ నాడే ఇటువంటి చర్యలు తీసుకుని ఉంటే, ఈరోజు రైతాంగం ఇన్ని కష్టాలు పడేవారు కాదు. కాంగ్రెస్ పార్టీ నలభైసంవత్సరాలకు పైగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించింది. వారు రైతులను ఏ నాడూ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో వారు సభను జరగనివ్వకుండా చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటలు కరెంటును సరఫరా చేస్తే, మాకు అతీగతి ఉండదని వారు భయపడుతున్నారు. ప్రభుత్వం సముచితంగా సమాధానం చెప్పిన తరువాత కూడా వారు ఉద్దేశ్యపూర్వకంగా ఆందోళన చేస్తున్నారు. ఈ రోజు జరుగుతున్న విద్యుత్ సమస్యపై చర్చల్లో పాల్గొనకుండా, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపట్ల వారు స్పందించడం లేదని తెలియచేసుకుంటున్నాను.

అదే విధంగా ప్రభుత్వం వాటర్ గ్రిడ్ అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టింది. ఇంటింటికి నీరిచ్చే బృహత్తర కార్యక్రమానికి విద్యుత్ అవసరం ఎంతో ఉంటుంది కాబట్టి, పూర్తి స్థాయిలో కరెంటు ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న విషయం మనందరికీ తెలుసు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కి ఏప్రిల్ ఒకటవ తేదీనుండి రైతుకు తొమ్మిదిగంటల కరెంటును ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని యావత్ రైతాంగానికి ఒక మంచి శుభవార్తను చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల, కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. మా నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల మోటర్లున్నాయి. మన ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల రైతులకు ఆరుగంటల విద్యుత్తును అందివ్వడంతో వారు పంటలు పండించుకోగలుగుతున్నారు.

ఈ సందర్భంలో నేను మీ ద్వారా ఇక్కడున్న ఉప ముఖ్యమంత్రిగారిని, గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ రబీ సీజనుకు మరొక రెండు గంటల అదనపు విద్యుత్తును ఇచ్చినట్లైతే, ఖరీఫ్‌లో నష్టపోయిన రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

మిస్టర్ ఛైర్మన్: 2015, అక్టోబర్ 6వ తేదీన సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then, the House is adjourned at 1.34 PM to meet again on Tuesday, 6th October, 2015)

*****

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana  Legislative Council and
printed at the Assembly Press, Public Garden’s,
Hyderabad.”